17 వసంతాలు
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
14 బుధవారం ఆగస్టు 2024 పేజీలు 08


# భూమి సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల నిర్వహణ



**తల్లి తర్వాత మనం పూజించేది భూమిని**
**రైతు కంట్లో నీరు తుడిచేందుకే**
**రెవెన్యూ సదస్సుల ఏర్పాటు**
**పకడ్బందీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలి**
**రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మాత్యులు మరియు**
**జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నెలకొన్న భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుందని రాష్ట్ర రవాణా క్రీడల శాఖా మాత్యులు, జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా మంత్రివర్యుల అధ్యక్షతన రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మంత్రివర్యులు మాట్లాడుతూ... మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ఐదు సంవత్సరాలలో చేయవలసిన పని ఏదైనా ఉందంటే అది రైతు కంట్లో నీరు తుడిచే బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడానికి ఇంత త్వరగా రెవిన్యూ సదస్సుల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం పై ముఖ్యమంత్రి కి రెవిన్యూ మంత్రికి మనందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నా. భారతదేశ వ్యవస్థలో తల్లి తర్వాత మనందరం పూజించేది భూమిని అనే విషయం అందరికీ తెలుసు. అలాంటి భూములు మనకు వంశపారపర్యంగా ముత్తాతలు తాతలు, తండ్రుల ద్వారా సంక్రమిస్తాయి. వాటికి వారసులు అజమాయిషిగా ఉంటున్నారు. భూములను మనకు చేరువచేసే వ్యవస్థ రెవిన్యూ మాత్రమే. రెవిన్యూ వ్యవస్థలో జరిగిన చిన్న చిన్న పొరపాట్ల వల్ల చాలామంది రైతులు ఇబ్బందులు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. భారతదేశ వ్యవస్థలో అన్ని వర్గాలలో ఉమ్మడి కుటుంబాలు విడిపోవడం ద్వారా తాత తండ్రుల నుంచి పైనుంచి కింది వరకు భూ వ్యవస్థ చిన్న భిన్నమైంది. ముఖ్యంగా ఏ ప్రాంతానికి, ఏ గ్రామానికి వెళ్లినా మాకు ఆన్లైన్ కాలేదని, మా భూములకు సరైన పాస్ పుస్తకాలు లేవు అని, వన్ బి అడంగల్ ట్యాంపరింగ్ జరిగిందని ఇలా అనేక సమస్యలు దృష్టికి తీసుకొస్తున్నారు. కొందరు అధికారుల చేతివాటం కావచ్చు.. ఇలాంటివి జరగడం వల్ల గత ఐదు సంవత్సరాలలో చాలామంది ఇబ్బందులకు గురి అవుతున్నారు. పిల్లల పెళ్లిళ్లు చేయాలన్న భూ రికార్డులు సరిగా లేక సమస్యలు, కోర్టులలో ఉన్న భూములు అమ్ముకోలేక కొందరు, భూమిపై రుణాలు పొందలేక పోతున్నామని ఇలా అనేకమంది




## -కర్పూరంలా కరుగుతున్న మేఘాలు - వెంటాడుతున్న కరువు పరిస్థితులు - ఆందోళనలో అన్నదాతలు

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ఆరుగాలం కష్టించే అన్నదాతలకు కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. దీనితో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. శ్రావణమాసం కూడా రావడంతో వర్షాలు వస్తాయని ఎన్నో ఆశలు నింపుకున్నారు- ఇటీవల కాలంలో సంభవించిన తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసిన కడప జిల్లాలో మాత్రం ఆ మేరకు ప్రభావం చూపలేదు. అడపా దడపా వచ్చిన వర్షాలు సాగుకు ఉపయోగపడలేదు. విత్తన సమయంలో వచ్చిన పదును వర్షాలు ఆ తరువాత మటుమాయమయ్యాయి. గాడ లేకపోవడంతో సాగు రైతులు నిరుత్సాహానికి గురవుతున్నారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. వైయస్సార్ కడప జిల్లాలో 1,87,907 సాధారణ విస్తీర్ణం కాగా కేవలం 37662 ట్వెట్టర్లలో మాత్రమే సాగు కనిపిస్తుంది. అంటే 23 శాతం మాత్రం సాగు కనిపిస్తోంది. అన్నమయ్య జిల్లాలో 1,61,220 హెక్టార్ల సాధారణ విస్తీర్ణం కాగా 30340 ఎకరాలలో 19 తాత మాత్రమే సాగు కనిపిస్తుంది. ఇక పులివెందుల నియోజకవర్గ ప్రాంతంలో20 శాతం వేరుశనగ సాగవ్వగా మిగిలిన విస్తీర్ణంలో ఆరుతడి పంటలు సాగులో ఉన్నాయి. విత్తనం వేసి నెలరోజులపైనే కావస్తోంది. ఇంతవరకు సమృద్ధిగా వర్షాలు లేవు. అప్పుడప్పుడు కురుస్తున్న వానలు నేలను తడిపి వెళుతున్నాయి. ప్రస్తుత సమయంలో చాలా మంది రైతులు వేరుశనగ స్థానంలో ప్రత్యామ్నాయ పంటలు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. పదను వర్షాలు లేకపోవడంతో పంట చేలన్నీ బీల్లుగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తే పచ్చ కరువు వచ్చినట్లుగా రైతులు అభిప్రాయపడుతున్నారు.

ఇలాంటి సమయంలోనే శ్రావణమాసం అరుదెం చింది. ప్రాచీన కాలం నుంచి శ్రావణమాసం వర్షాలకు నెలవుగా పేరుంది. ఇదే నెలలో చిత్త కార్తె కూడా రావడంతో వర్షాలు వస్తాయని రైతులు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. శ్రావణ మాసంలో హిందూ బంధువు లందరూ గుళ్ళు గోపురాల వైపే దృష్టి సారించారు. మంచి వర్షాలు కురవాలని కరువు కాటకాల నుంచి విముక్తి కల్పించాలని దేవుళ్లను వేడుకుంటున్నారు. ఆదిశగా వరుణదేవుడు కరుణించాలని మంచి వర్షాలు కురవాలని ఆశిద్దాం

# మంచినీటి సమస్య లేకుండా చూడాలి

## కమిషనర్ ఓవై నందన్



కడప కార్పొరేషన్ సర్కిల్, మేజర్‌న్యూస్: కడప నగరంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలని కమిషనర్ ఓవై నందన్ అధికారులకు సూచించారు. కడప నగరం కమిషనర్‌గా మంగళ వారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కడప నగరం లో మధ్యాహ్నం విజిట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ఓల్డ్ కలెక్టరేట్ 25 వార్డ్ రాధాకృష్ణ నగర్ సచివాలయం మరియు 24వ వార్డ్ కో-ఆపరేటివ్ కాలనీ వన్ సచివాలయములను ఇంజనీర్ విభాగ అధికారులు, ప్లానింగ్ విభాగ అధికారులు, పబ్లిక్ హెల్త్ విభాగ అధికారులు మరియు నగరపాలక సిబ్బందితో కలిసి పరిశీలించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పరిశీలిస్తూ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నగరపాలక సంస్థ నుండి చేయు పనుల వివ రాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగం నుండి చేయవలసిన పనులలో భాగంగా ప్రజలకు సిట్టింగ్ ఏర్పాటు, త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా తాత్కాలిక మరుగు దొడ్లను ఏర్పాటు చేయుటకు తగిన ప్రణాళికలను తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు. పారిశుద్ధ విభాగం అధికారులతో మాట్లాడుతూ పారిశుద్ధ్యం నందు ఎటువంటి జాప్యం ఉండరాదని 2లో

# ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో వుండాలి

## శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో వుండాలని శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని పలు విభాగాలలో రోగులను కలసి వైద్య సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. సిటీ స్కాన్ విభాగాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జిల్లా ప్రభుత్వాసుపత్రికి ప్రొద్దుటూరు పట్టణ, సమీప గ్రామాల ప్రజలతో పాటు, సమీప పట్టణాల నుండి కూడా వైద్య పరీక్షలకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించద్దని సూచించారు. అవసరమైన మెడిసిన్, సామాగ్రి అందుబాటులో వుండేలా చూసుకోవాలన్నారు. అపరిశుభ్ర వాతావరణం లేకుండా చూసి రోగులకు, చికిత్స కోసం వచ్చే వారికి, అటెండెట్స్ కు అసౌకర్యం లేకుండ వుండేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెంట్ వైద్యాధికారి ఆనంద్ బాబు, ఆసుపత్రి వైద్య బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ చేయాలి

వ్య.కా.సం. ప్రధాన కార్యదర్శి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : అక్కల్ రెడ్డి పల్లె కృపానగర్ గ్రామాల పేదలకు ప్రభుత్వ భూములు భూ పంపిణీ చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అన్వేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం ఉదయం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరుమామిళ్ల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వలసలు నివారించడానికి ప్రభుత్వం భూ పంపిణీ చేపట్టాలన్నారు. కానీ గత ప్రభుత్వాలు పేదలకు భూ పంపిణీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయటం వల్లనే వైసీపీ ప్రభు త్వాన్ని గ్రామీణ పేదలు ఇంటికి సాగనంపారు. నూతన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూకబ్జాలపైన శ్వేత పత్రం విడుదల చేశారు మండల రెవెన్యూ సదస్సులో భూ కబ్జాల వద్ద ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం భూ సీలింగ్ యాక్ట్ అమలు చేయాలన్నారు. అప్పుడే ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా అరికట్టచ్చు అన్నారు. ఎన్నికల ముందు అక్కల్ రెడ్డి పల్లె రెవెన్యూ గ్రామం 1854 సర్వే నెంబర్లు 120 ఎకరాలు ప్రభుత్వ భూముల్లో పేదలు చెట్లు కొట్టుకొని సాగులో ఉన్న భూములు భూ పంపిణీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లచ్చంపల్లె రెవెన్యూ పొలం ఒకటో సర్వే నెంబర్‌లో 150 ఎకరాలు భూములు కొంతమంది భూమి ఆక్రమించుకున్నారు. ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరార. లేనియెడల తిరిగి భూ పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వీరయ్య కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ సుదర్శన్ అక్కల్ రెడ్డి పల్లె భూ పోరాట కమిటీ సభ్యులు ఆరోగ్యం కిరణ్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడం దారుణం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డిమాండ్



పోరుమామిళ్ల. మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ అధికారులు, లైన్‌మెన్‌లు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలే లక్ష్యంగా చేసుకొని, నెల దాటి వారం రోజులైనా విద్యుత్ వినియోగ బిల్లు కట్టలేదని నేపంతో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆ పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం చాలా దారుణమని, కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బడా బాబుల ఇళ్లకు, వేలకు వేలు విద్యుత్ బకాయిలు పేరుకుపోయి ఉన్న, కనీసం వారి వైపు కన్నెత్తి చూడని విద్యుత్ అధికారులు, లైన్ మెన్ లు నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వీరికి అలుసుగా దొరికాయా అని ఆయన ప్రశ్నించారు? అదేవిధంగా ప్రభుత్వ ఆఫీసుల్లో వేలకు వేలు బకాయిలు పేరుకుపోయిన వారి జోలికి వెళ్లకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇలా పేదల పట్ల, బడా బాబులు మరియు ప్రభుత్వ కార్యాలయాల పట్ల ద్వంద్వ వైఖరి ప్రదర్శించడం శోచనీయమని ఆయన దుయ్యబట్టారు.కేవలం ఎస్సీ కాలనీలు, ముస్లిం మైనార్టీల కాలనీల లోనే ఎక్కువగా విద్యుత్ కనెక్షన్లు తొలగించడం చాలా బాధాకరమని, ముందుగానే ఆలస్య రుసుముతో విద్యుత్ బకాయిలు చెల్లించిన మరల తొలగించిన ఈ విద్యుత్తు కనెక్షన్‌లను తిరిగి మళ్ళీ పునరుద్ధరించాలన్న, అదేవిధంగా కొత్త మీటర్లు బిగించుకోవాలన్నా, కొంతమంది లైన్ మెన్ లు ఎంతో కొంత రుసుము తీసుకొని విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని, నిరుపేదలపై మళ్ళీ ఇదొక తీరని భారమని, అదేవిధంగా తొలగించిన విద్యుత్ పునరుద్ధరించాలంటే విద్యుత్ లైన్ మెన్‌ల చుట్టూ, కనీసం రెండు మూడు రోజులు తిరిగిన పట్టించుకోని సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల పై ప్రభుత్వాలు, డిస్కమ్ అధికారులు తగిన నిర్ణయం తీసుకొవాలని,అదేవిధంగా పెంచిన విద్యుత్ చార్జీల ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సలీం,ముజాహిద్, మహబూబ్ బాషా తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య లేకుండా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి వచ్చి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ప్రారంభం అంతయు కూడా శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటూ తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా పారిశుధ్య విభాగ అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్లానింగ్ విభాగ అధికారులతో మాట్లాడుతూ శకటం యొక్క తయారీ పనులను ఓల్డ్ కలెక్టరేట్ నందు పరిశీలించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రదర్శించు శకటం వివరాలను అడుగుతూ పలు సూచనలను అధికారులకు సూచించారు. స్వాతంత్ర దినోత్సవం నాడు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఎటువంటి జాప్యం ఉండరాదని అధికారులు అందరూ కూడా క్రమశిక్షణ వైఖరితో పనులను చేయు విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. అనంతరం రాధాకృష్ణ నగర్, కోపరేటివ్ కాలనీ, వన్ సచివాలయాలను తనిఖీ చేస్తూ వారి అటెండెన్స్ రిజిస్టర్ లను, మూమెంట్ యొక్క రిజిస్టర్లను పరిశీలించారు. సెక్రటరీలు వారు చేయుచున్న సర్వీసులను ప్రజలకు అందు విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అందరూ కూడా వారికి కేటాయించినటువంటి విధులను నందు ఎటువంటి జాప్యం ఉండరాదని సూచించారు.

## జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

వేంపల్లె మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వేంపల్లె పోలీసు స్టేషన్ ను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు స్టేషన్‌లోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, పోలీసు స్టేషన్ ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రశాంత వాతావరణంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని ఎస్పీ సూచించారు. అంతే కాకుండా శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ సురేష్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పుష్పగిరి గుట్టపై లక్ష మొక్కలు నాటేందుకు ప్రణాళిక



వల్లూరు, మేజర్‌న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన పుష్పగిరి గుట్టపై లక్ష మొక్కలు నాటే దిశగా అధికారులు ప్రణాళిక రూపొందించారు. కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశాల మేరకు సామాజిక అటవీశాఖ డీఎఫ్ఓ ఎం.నాగార్జునరెడ్డి, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరెడ్డి, ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి, సభ్యులు సట్టి భారవి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షుడు అనంతబొట్ల వెంకటసుబ్బయ్య, అటవీశాఖ రిటైర్డు డిప్యూటీ కన్సర్వేటర్ ఎన్.శ్రీనివాస్ తదితరులు గుట్టపై మొక్కలు నాటేందుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఎక్కడెక్కడ మొక్కలు నాటాలి, ఎంతదూరం వదలాలి, నీటి లభ్యత తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సంస్థలు కలిసి రావడం అభినందనీయమన్నారు.

## ప్రొద్దుతిరుగుడు చిరు సంచులను పంపిణి చేసిన జి.పి ఓబులేష్



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : పెండ్లిమర్రి మండలంలోని ఇసుకపల్లి రైతు సేవ కేంద్రంలో "ప్రొద్దుతిరుగుడు" చిరు సంచులను రైతులకు ఉచితముగా మండల వ్యవసాయ అధికారి జి.పి ఓబులేష్ పంపిణీచేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 6%ు% ప్రొద్దుతిరుగుడు చిరు సంచులు మంజూరైనవని కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో పేరు నమోదు చేసుకొని విత్తనాలను తీసుకెళాలని తెలిపారు. మండల వ్యాప్తంగా ఈ పంట ప్రక్రియ మొదలు పెట్టడం జరిగినది. రైతులు వేసిన పంటలను సంబంధిత రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామా వ్యవసాయాధికారి నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## పేదలపై టిడిపి కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులు చేయడం దుర్మార్గమైన చర్య

ఎమ్మెల్సీ డి.సి.గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో పేదలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి విమర్శించారు. 20 ఏళ్లు పూర్తయిన అసైన్డ్ భూములపై లబ్ధిదారులైన పేదలకు పూర్తి హక్కులు కల్పిస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే ఇప్పుడు ఆ అసైన్డ్ భూములు రిజిస్ట్రేషన్లు ఆపాలంటూ ఆదేశాలివ్వండి అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ఆయన పోరుమామిళ్ల పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటన చేశారు. అసలైన లబ్ధిదారుల పేరుపై మాత్రమే రిజిస్టర్ చేసి వారికి మాత్రమే అమ్ముకునే అవకాశం వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఇచ్చారని ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయం వల్ల లక్షలాది రైతుల పరిస్థితి గందరగోళంగా మారిందని చెప్పారు. ఆ అసైన్డ్ భూములపై ఇప్పటికే అధికార పార్టీ నాయకులు కన్నేశారని, పలుచోట్ల వారు పేదలను బెదిరించి భూములు స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ సీపీ హయాంలో పలు రకాల భూములను నిషేధిత జాబితాల తొలగించి భూములపై హక్కులు కల్పించడం ద్వారా రైతులకు మేలు చేస్తే చంద్రబాబు ఇప్పుడు వారిని ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క సెంటు భూమి కూడా రైతులకు ఇవ్వలేదని కానీ గత ప్రభుత్వం కొత్తగా 42,307 మంది రైతులకు 46,463 ఎకరాల అసైన్డ్ భూములు పంపిణీ చేసిందని తెలిపారు. మేనిఫెస్టో హామీలను అమలు చేయలేక, ప్రజలు దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

## భూమి సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

బాధపడుతున్నారు. ఈ సమస్యలను అతి తొందరగా గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం... గ్రామాలకు అధికారులను పంపుతూ, మండల స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, స్పెషల్ ఆఫీసర్లుగా ఐఏఎస్ లను పెట్టి రెవెన్యూ సదస్సులను పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అలాగే ముఖ్యంగా వంశపారపర్యంగా సంక్రమించే భూమి మన పేరున లేకపోతే ఎంత నరకయాతన అనుభవిస్తామో మనకందరికీ తెలుసు. కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. మన రాజకీయ పార్టీలు వైరుధ్యాలు వైసమ్యాలు పక్కనపెట్టి రెవిన్యూ సదస్సులో పాల్గొని సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడంతో పాటు రైతులకు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నాను. గ్రామాలలో ఎప్పుడెప్పుడు ఏ తేదీలలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారన్న సమాచారాన్ని ముందుగానే ఆ గ్రామాలలో ప్రదర్శించాలి అలాగే టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్కు అధికారులకు మంత్రి సూచించారు. జిల్లాలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవిన్యూ పరంగా ఏవైతే భూ సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించే దిశగా ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని ఆగస్టు 15న జిల్లా మంత్రిగారు లాంచనంగా ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయితే సాధారణ బదిలీలు ఉన్న దృష్ట్యా సెప్టెంబర్ ఒకటి నుంచి 45 రోజులపాటు ఈ సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆయా మండలాల్లోని తాసిల్దారు, డిటి, ఆర్ఐ, వీఆర్వో మండల్ సర్వేయర్ గ్రామ సర్వేయర్ ఫారెస్ట్ దేవాదాయ వక్ఫ్ అధికారులు ప్రజాప్రతినిధులు అందరు కూడా ఈ సదస్సులో పాల్గొంటారు. జిల్లాలో 472 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 45 రోజులపాటు ఈ సదస్సులు నిర్వహిస్తాం. ప్రతి మండలం ప్రతి గ్రామంలో జరిగే రెవిన్యూ సదస్సుల్లో ప్రతి అర్జీదారుడికి న్యాయం జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో ముందుకు వెళతామని, అలాగే సమావేశంలో అందిన సూచనలు సలహాలను కూడా పరిగణలోకి తీసుకొని రెవెన్యూ సదస్సులను పటిష్టంగా నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూమి సమస్యల పరిష్కారానికి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై శాసనసభ్యులు, వివిధ పార్టీ ప్రతినిధులు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాలఏకరి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధిగా భారతి నాయుడు



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధిగా మదనపల్లి పట్టణానికి చెందిన బైగారి భారతి నాయుడును ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. రాయచోటి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ నందు కార్యక్రమంలో ఆదివారం ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు (గుట్టబాబు) తెలియజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా బైగారి భారతి నాయుడును నియమిస్తూ ఆమెకు నియా మక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతి నాయుడు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన గుట్టబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంట్ పరిధిలోని పాల ఏకరీల సమస్యలను గుర్తి ఉన్నతస్థాయికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పాల ఏకరీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కుల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా ప్రతి ఒక్కరిని కలుపు కొని పోతానని, తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా నన్నారు. తమ ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైగారి రాజా నాయుడు,బైగారి జగన్నాథ నాయుడు, బైగారి సుబ్బారెడ్డి,పుల్లూరి రవి నాయుడు, ముద్దుశెట్టి రామయ్య పాల్గొన్నారు.

# బస్సును ఢీకొన్న లారీ ఒకరి మృతి

## 20 మందికి తీవ్ర గాయాలు



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం విఠలం పాదాల గుడి వద్ద తిరుపతి నుండి బెంగళూరు వెళు_న్న ఒక ప్రైవేట్ బస్సును మదనపల్లి నుండి తిరుపతి వెళుతున్న లారీ ఢీకొనడంతో లారీ డ్రైవర్ మృతి చెందగా 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. వాల్మీకిపురం ఎస్ఐ నాగేశ్వరరావు ప్రమాద స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. జరిగిన ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కోమటివానిచెరువులో వ్యర్థాలు తొలగింపు



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : పట్టణ నడిబొడ్డులో ఉన్న కోమటివాని చెరువులో గత కొంత కాలంగా పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించే పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా పట్టణంలోని చెత్తాచెదారం పెద్దఎత్తున చేరుకుంది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజ హాన్ బాషా మున్సిపల్ అధికారులను వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. స్వయంగా కోమటివానిచెరువు వద్దకు చేరుకొని వ్యర్థాల తొలగింపు పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మురుగునీటి కాలువల ద్వారా కోమటివానిచెరువుకు వ్యర్థాలు భారీగా చేరాయన్నారు. దీంతో ఈ పరిసర ప్రాంతాలు దుర్గంధం వెదజల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సత్వరమే వ్యర్థపదార్థాలను జెసిబిలు, ట్రాక్టర్ల సాయంతో తొలగించే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే చెరువు సుందరీ కరణకు శ్రీకారం చుడతామన్నారు. పట్టణ ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. దీనిపై మదనపల్లి టౌన్అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి తిరుపతిరావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఈ అంశాన్ని మున్సిపల్ అధికారులు దృష్టికి తీసు కెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజా బీ,యువ నాయకులు జునైద్ అక్బరీ, నాగూర్ వలి, నవీన్ చౌదరి, గంగారపు రామ్మూర్తి నాయుడు, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, రైస్‌మిల్ శశి,బీదం గురునాథ్ యాదవ్, జెసిబి వేణు, బాలమాలిశేఖర్, మడితం రమణ, మంజు సచివాలయ అడ్మిన్లు,శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# చైతన్య సంస్థలో నిహాల్ జన్మదిన వేడుకలు




మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలో చైతన్య సర్వీస్ సొసైటీ చిన్నారుల సమక్షంలో పి.సులోచన దేవి, పి.హరి కుమారుడు పి.నిహాల్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద కృష్ణ చరణ్ మాట్లాడుతూ తమ సంస్థ అభివృద్ధికి దాతల సహకారం మరో లేనిదన్నారు. శుభకార్యాలను నిరాడంబరంగా జరుపుకొని,నిరాదరణకు గురైన చిన్నారులకు అండగా నిలుస్తున్న ప్రతి ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. చిన్నతనం నుండే సేవాభావం కలిగిన నిహాల్ భవి ష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం హరి, సులోచనదేవి మాట్లాడుతూ చైతన్య సంస్థ నందు తమ కుమారుడి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉంద న్నారు. తల్లిదండ్రులు లేని, నిరాదరణకు గురైన చిన్నా రులను చైతన్య సర్వీస్ సొసైటీ అండగా నిలిస్తోందని, ఆలనా పాలనా చూసి వారికి సరికొత్త జీవితాన్నిస్తోందని కొనియాడారు. ఎంతోమంది చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సంస్థ వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్ సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. భవిష్యత్తులో సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

# డ్రిప్ స్పింకర్లపై అవగాహన



సిద్ధవటం, మేజర్ న్యూస్ మండలంలోని మంగళవారం సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి రైతుసేవ కేంద్రం పరిధిలోని పేరయ్య గారిపల్లె శివునిపల్లె గ్రామం లో డ్రిప్, స్ప్రింక్లర్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు డ్రిప్ రిజిస్ట్రేషన్ చేయటమే కాకుండా వాటికి సంబంధించిన విషయాలను విపులంగా వివరించడం జరిగింది. ప్రతి ఒక్క అర్హత ఉన్న రైతు డ్రిప్ లేదా స్పింక్లర్‌లను దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అనుసంధాన అధికారి ప్రగతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ 5 ఎకరాలోపు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీ 5-10 ఎకరా ఉన్న రైతులకు 70శాతం సబ్సిడీ ద్వారా రైతులకు డ్రిప్ అందజేయడం జరుగుతుంది.ఈ పద్ధతిలో దాదాపుగా 90-95శాతం నీటిని ఆదా చేయటం జరగడమే కాకుండ నీటిని వేరు వ్యవస్థకు నేరుగా అంద జేయడం జరగడం వలన మొక్క అభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేశారు. 7సంవత్సరాల క్రితం తీసుకున్న రైతులు కూడా ఈ పథకానికి అర్హులు అవుతారని తెలియజేయడం జరిగినది. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని కచ్చితంగా వారి పరిధిలోని రైతు సేవ కేంద్రం ద్వారా విని యోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం ప్రతినిధి ప్రేమ్ సందీప్,డ్రిప్ కంపెనీ వారు రైతులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక బైక్ ర్యాలీ



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలో నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ శ్రీనివాస మోడీ,ప్రేమ్ కుమార్ ఆధ్వర్యం లో త్రివర్ణ పతాక బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దేశ స్వతంత్రం కోసం ఉద్యమం చేసి ప్రాణ త్యాగాలు చేసిన స్వాతంత్ర సమరయోధుల వీరగాథలను,స్వాతంత్రం వచ్చే సమయంలో భారతదేశాన్ని ఏ ప్రాతిపదికన ముక్కలు చేసి విభజించారో నేటి యువతకి, ప్రజలకి తెలియజేసి దేశభక్తి, జాతీయత భావజాలాలు పెంపొందించినట్లయితే భారతదేశం అభివృద్ధి చెంది విశ్వగురువుగా ఎదుగుతుందని తెలియజేశారు. ఇందులో భాగంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం జరిగిందని, దేశంపైన ఉన్న ప్రేమతో ప్రతి ఒక్క పౌరుడు తమ ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేసి స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బీజేవైఎం హర్‌ఘర్ తిరంగా ఇన్చార్జ్ మాదాస్ లోకేష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి, భగవాన్, బండిఆనంద్, జర్మన్ రాజు, పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్, వరదారెడ్డి నారద రెడ్డి, రామిరెడ్డి గారిపల్లె రమణా రెడ్డి,గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్, పిల్లస్వామి నాయక్, కోసూరి భవాని ఎన్డీఏ నాయకులు,కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిట్స్‌లో అవయవదాన దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఏం.శ్వేతా



కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఏం.శ్వేతా, అసోసియేట్ ప్రొఫెసర్,శ్రీ వెంకట పద్మావతి కాలేజీ అఫ్ ఫీజియోథెరపీ, తిరుపతి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చనిపోయిన ఓ వ్యక్తి నుంచి సేకరించిన అవయవాల్ని 8 మందికి సెట్ చెయ్యవచ్చునన్నారు.ఈ విషయం ఎంతో మందికి తెలియదని,మన భాద్యతగా ఈ విషయాన్నీ అంద రికి తెలియజేయాలన్నారు.మన పురాణాల ప్రకారం, ఆత్మకు మరణం ఉండదని, శరీరానికి మాత్రమే ఉంటుందని, ఆత్మ ఉన్నంతవరకే శరీరం శరీరంలా ఉంటుంది. ఒక్కసారి మరణిస్తే, మరు క్షణం నుంచి ఆ శరీరం పాడైపోతూనే ఉంటుంది.అయితే కొంత టైంలోపు కళ్లు,కిడ్నీలు,లివర్ వంటి కీలక అవయవాల్ని సేకరించి, ఇతర అవసరమైన, సత్ప్రవర్తన కలిగిన వారికి సెట్ చెయ్యడం వల్ల వారికి పునర్జన్మ ఇచ్చినట్లు అవుతుందన్నారు.దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతీ సంవత్సరం ఆగస్ట్ 13న అంతర్జా తీయ అవయవ దాన దినోత్సవం జరుపుతున్నారు. ఈ రోజున ప్రపంచ దేశాల ప్రభుత్వాలు,డాక్టర్లు,ఆస్పత్రుల నిర్వాహకులు అవయవ దానం గొప్పదనాన్ని వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవయవదానంలో పాత్రా వహించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్,సివిల్ అధ్యాపకులు, ఏఎస్సి ఈ స్టూడెంట్ చాప్టర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలి



పుల్లంపేట , మేజర్ న్యూస్ ఈనెల 16వ తేదీ నుండి మొదలు కానున్న రెవిన్యూ సదస్సులో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇన్చార్జి తాహసిల్దార్ ప్రసన్న తెలియజేశారు. మంగళవారం తాహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ సిబ్బంది మరియు పోలీసు వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే సదస్సు జరిగే ప్రతి రెవిన్యూ విలేజ్ లోను అన్ని రికార్డులను సిద్ధం చేసుకుని ఉంచాలని, పరిష్కారమయ్యే వాటిని అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్ కుమార్, ఆర్ ఐ నవీన్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# 100 అడుగుల భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ




రాజంపేట,మేజర్ న్యూస్ నేడు రాజంపేటలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా 100 అడుగుల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ గాంధీ విగ్రహం దగ్గర నుండి పాత పోలీస్ లైన్ ఆర్ఎస్ రోడ్ పాత బస్టాండ్ మెయిన్ రోడ్డు శివాలయం అమ్మ వారి శాల మీదగా బండ్రాల వీధి గుండా తిరిగి గాంధీ విగ్రహం దగ్గరకు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేసుకోవాలని ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మధ్య రాష్ట్ర అధికా ర ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ అధ్యక్షులు గుణ వర్మ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ పాపయ్య బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ సూర్యచంద్ర బీజేవైఎం మండల అధ్యక్షులు నవీన్ కుమార్ బిజెపి నాయకులకు యాదవ్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి రమణ జీకే నాగరాజు రమణ కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రెడ్డయ్య లయన్స్ క్లబ్ నాయకులు లయన్స్ క్లబ్ నాయ కులు షేక్ అబ్దుల్లా ఏ వెంకటసుబ్బయ్య నాయుడు సంగరాజు నరసింహరాజు విహెచ్పి నాయకులు పాల్గొన్నారు.

# రాంగోపాల్ రెడ్డి సవాలు కు సిద్ధమే

## పులివెందుల అభివృద్ధి పై,హౌసింగ్ అవినీతి పై, అసైన్డ్ భూములు రికార్డుల పేర్లు మార్పు మీద ఎక్కడైనా చర్చకు సిద్ధం, మునిసిపల్ వైసిపి నాయకులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : టీడీపీ నాయకులు రాంగోపాల్ రెడ్డి పులివెందుల హౌసింగ్ లో అవినీతి జరిగింది అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది.కేవలం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నమో లేక వారి అవగాహన రాహిత్యంతో చేసిన ఆరోపణ లతో నివేదికలతో ఈ రోజు కొన్ని వేల మంది పేదలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తోంది ఏ దేశం లో నైన , ఏ రాష్ట్రం లోనైన ప్రజలకు ఏదైనా పథకం మంజూరు చేసే నాటి అర్హత ప్రామాణికంగా తీసుకొని గృహాలు కానీ లేదా ఏదైనా పథకం కానీ మంజూరు చేయడం జరుగుతుంది కానీ ఎప్పుడో 2020 -21 వ సంవత్సరం లో మంజూరైన గృహానికి ఇప్పుడు 2024 లో అర్హత ప్రామాణికంగా తీసుకొని వారికి షోకాజ్ లు ఇవ్వడం , గతం లో జరిగిన దాఖలాలు లేవు, కొండ ను త్రవ్వి ఎలుకను పట్టిన చెందంగా నిరుపేదలు, మునిసిపాలిటీ కార్మికులు,అలాగే 12000 లోపు నెలసరి ఆదాయం ఉన్నా చిరుద్యోగులు అంటే అంగన్వాడి, ఆశ వర్కర్ లకు గతం జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వెసులు బాటు కల్పించి వారికి గృహాలు మంజూరు చేస్తే ఇప్పుడు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా సాకు చూపుతూ వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం అన్యాయం కాదా, ఇంకా ఇలాంటి ఎంతో మంది పేదలు ఈ రోజు దిక్కు తోచని పరిస్థితిలో అధికారులు పంపిన షోకాజ్ నోటీసు లు పట్టుకొని మా వద్దకు వస్తున్న పరిస్థితి. గతం లో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు నుంచి మొన్నటి వరకు పులివెందుల లో మంజూరు అయిన టిడ్కో గృహాల పై ఎంక్వైరీ వేయమని అడుగుతున్నాము. ఆ లెక్క లు అన్నీ తేలితే తెలుస్తుంది ఎవ్వరు పేద ప్రజల ముసుగు లో కొన్ని వందల గృహాలు అడ్డగోలుగా బినామీ ల పేర్లతో ఇప్పటికీ అద్దె వసూలు చేస్తున్నారు అనేది అర్థం అవుతుంది.కబ్జాలు భూ వివాదాలు, ఎస్సి ఎస్టి భూములు లను లాక్కొని తమ పేరు మీద రికార్డు లు మార్చిన ఘనత తెలుగుదేశం వారి దే.2014 తరువాత అసైన్డ్ భూములు ఆడగోలు గా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి చిట్టా గురించి ఎంక్వైరీ అడుగుతున్నాం. ఎస్సీ ఎస్టీ పేర్ల మీద ఉన్న భూములు ఎవ్వరు పేర్ల మీదకు రికార్డు లోకి మారింది అర్థం అవుతుంది.పులివెందుల లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో ఎంత అభివృద్ధి చేశారో, లేక వైఎస్ హయం లో , జగన్ మోహన్ రెడ్డి గారి హయం లో ఎంత అభివృద్ధి జరిగింది అనే దానికి ఎక్కడికైనా వచ్చి మా చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి మేము సిద్ధం. మీరు అవినీతి జరిగింది అని చెప్పి 2400 మంది పేదల గృహాలు తొలగించిన వారంతా కూడా అతి త్వరలోనే తెలుగు దేశం పార్టీ వారిని, వారి ఇళ్లను ముట్టడించి,వారి భాదను వెళ్లగక్కే పరిస్థితి త్వరలో నే వస్తుంది. వైఎస్ కుటుంబం తరుపున పేద ప్రజలందరికీ ఒక్కటే చెప్తున్నాం.కొద్ది రోజులు ఓపిక పట్టండి. మళ్ళీ జగన్ అన్న ప్రభుత్వం వస్తుంది.ఇప్పుడు వెనక్కి తీసుకున్న ప్రతి ఒక్కరికీ తిరిగి ఇంటిని మంజూరు చేసే భాధ్యత మాదే అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున తెలియచేస్తున్నం.ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ హాఫీజ్, నూర్ బాషా మాజీ ఛైర్మెన్ రసూల్, జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ లు ఖాదర్ భాష, డానియల్, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ



పులివెందుల, మేజర్‌న్యూస్ :ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో విద్యార్థులు హర్ ఘర్ తిరంగా అనే ప్రచార భారత ప్రభుత్వం వారి ముఖ్యమైన జాతీయ కార్యక్రమంలో ర్యాలీగా పాల్గొని పూలంగడి సర్కిల్ వరకు స్వాతంత్ర సమరోత్సవ నినాదాలు పలుకుతూ సాగారు. ఇది ప్రతి భారతీయుడు తమ ఇంట్లో జాతీయ పతాకాన్ని ఎగురవేయడానికి, ప్రేరేపించడానికి ప్రారంభించబడింది. భారత స్వాతంత్రం పొందిన 75 ఏళ్లని జరుపుకునే అజాధికా అమృత మహోత్సవం భాగంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది. త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా మాత్రమే కాదు, అది భారతదేశ సమైక్యత, వైవిధ్యం మరియు స్వేచ్ఛ యొక్క అజేయ మైన ప్రాతినిధ్యం. ప్రతి ఇంటి వారు జెండాను ప్రదర్శించేలా ప్రోత్సహించ డం ద్వారా భారతీయులలో ఐక్యతను పెంపొందిస్తుంది. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను,స్వాతంత్రం కోసము అనేక మంది యోధులు చేసిన త్యాగాలను ఈ ప్రచారం గుర్తు చేస్తుంది. అంతేకాక ఈ ప్రచారం జాతీయ ఐక్యతను ఒక శక్తివంతమైన స్ఫూర్తిదాయక గుర్తుగా కూడా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకం ఎగరడం చూస్తూ భారతీయులందరూ ఒకటిగా ఉన్నారు అనే భావన కలుగుతుంది. హర్ ఘర్ తిరంగా ప్రజలకు జాతీయ పతాకాన్ని గౌరవించాలన్న అవగాహన పెంపొందిస్తుంది. దానిని మరింత గౌరవంగా వాడే నినాదాల గురించి అవగాహన పెంచుతుంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వము జాతీయతను పునరుద్ధరించి, ప్రజలు మరియు దేశం మధ్య బంధాన్ని మరింత బలపరచాలని లక్ష్యం పెట్టుకునింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్. బి. శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ ఎల్. సుధీర, డాక్టర్. సి.బాల నారాయణ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ అండ్ టూ పి.వోలు డాక్టర్.యు. శ్రీనిత ఎన్. శ్రీనివాసులరెడ్డి, డాక్టర్.ఎస్. సుగుణ, డా.కె.విజయలక్ష్మి, రాధిక, రెడ్డమ్మ, హేమ, గంగిరెడ్డి, వాణి, లిఖిత, ఓబులపతి, మహేంద్ర,గౌతమి, రమీజ, సృజన, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# జూదరులపై దాడి

**16 మంది అరెస్ట్ - 2.25 లక్షలు స్వాధీనం - వాహనాలు, సెల్ ఫోన్లు స్వాధీనం**

ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామ, సమీపంలో, జూదరులపై దాడి చేసినట్లు ముద్దనూరు ఎస్సై మొయినుద్దీన్ తెలిపారు. ఈ మేరకు పేకాట ఆడుతున్న మొత్తం 16 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. వీరి వద్ద నుంచి 2.25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా రెండు కార్లు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అలాగే 13 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్ ఇవ్వాలి

**విద్యాశాఖ మంత్రిని కలిసిన ఉపాధ్యాయ సంఘం నేతలు**



వేంపల్లె, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్ లుగా ప్రమోషన్లు ఇవ్వాలని జూనియర్ లెక్చరర్ ప్రమోషన్ పోరాట వేదిక రాష్ట్ర లీగల్ అడ్వయిజర్ వి.పురుషోత్తమచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం మంగళగిరిలో తమ ప్రతినిధులతో కలిసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న జేఎల్ పోస్టుల్లో 50 శాతం నియామక ప్రక్రియ, 10 శాతం పోస్టులు వివిధ శాఖలోని బోధనేతర సిబ్బంది ద్వారా భర్తీ చేస్తున్నారు కానీ మిగిలిన 40 శాతం వాటాను స్కూల్ అసిస్టెంట్లతో భర్తీ చేయాలని మంత్రికి విన్నవించామన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి దీనిపై సమగ్రంగా చర్చించి ప్రమోషన్లు చేపడతామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధి చెరుకూరు శ్రీనివాసులు, జిల్లా కన్వీనర్ రవికుమార్, రామదాసు, శ్రీరాములు, శ్రీనివాసులు, మంజుల పాల్గొన్నారు.

# కేరళ వయాణాడ్ వరద బాధితులకు విరాళాల సేకరణ: సిపిఎం



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో 400 మందికి పైగా మృత్యువాతపడ్డారని, వందలాది మంది గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, కొంతమంది జాడ కానరావడం లేదని బాధిత ప్రజలకు జరిగిన నష్టం పూడ్చలేనిదని జమ్మలమడుగు పట్టణం సిపిఎం కార్యదర్శి జి. ఏసుదాస్‌లి తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ , సిఐటియు ఆధ్వర్యంలో ఆయన పట్టణంలోని కొన్ని జూనియర్ కళాశాలలో విద్యార్థుల వద్ద విరాళాల సేకరణ చేస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కేరళ రాష్ట్రం అంటే విద్యా వ్యవస్థలో మొదటి స్థానంలో ఉందని వైద్య స్థానంలో ప్రకృతి వైద్యం కంటే మెరుగైనదిగా ఆ రాష్ట్రం ఉందన్నారు. అలాంటి రాష్ట్రానికి జూలై 29 ఒక్కసారిగా విరుచుకుపడిన వరదలు కున్న చర్యలు విధ్వంసం చూస్తే బాధితులందరూ కన్నీరు పెట్టుకోవడం మనసు కవలించిందని తెలిపారు. ఈ ప్రకృతి విలయ తాండవంలో కొన్ని వేల కుటుంబ సభ్యులను కోల్పోవడం జరిగిందన్నారు. వయాన్ఆర్ ప్రకృతి విలయంలో చెప్పుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి సహకార అందాలని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. ఈ తరుణంలో కొన్ని రాష్ట్రాల వ్యాప్తంగా అక్కడి ప్రజలకు పకృతి విపత్తు కారణంగా అన్ని సర్వనాశనమని కోల్పోయారని ఆ ప్రాంత ప్రజల కలలన్నీ కలలైపోయాయని విచారణ వ్యక్తం చేశారు. సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఈ విరాళాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగాకేరళ వరద బాధితులకు అండగా నిలించేందుకు ప్రజలు , కార్మికులు విద్యార్థుల వద్ద నుంచి విరాళాలను సేకరించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన కేరళ ప్రజలకు ప్రజలంతా అండగా ఉండాలని, కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి పూర్తిస్థాయి నిధులు అందించాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రానికి సంఘీభావంగా విరివిగా ఆర్థిక సహకారం అందజేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలంతా బాధితులకు ఉదారంగా విరాళాలిచ్చి సంఘీభావాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏ.వినయ్ కుమార్ సిఐటియు నాయకులు, హాజీ, మహమ్మద్, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారుల నిర్మాణ పనులు కొనసాగించాలి

**ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో ఆగిపోయిన ప్రధాన రహదారుల పనులు కొనసాగించాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. మంగళవారం ఆయన అమరావతి సిఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వేంపల్లె పట్టణంలో ప్రధాన రహదారులు, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ తదితర నిర్మాణ పనులు గత ప్రభుత్వంలో మంజూరు చేసి, పనులను ప్రారంభించిందన్నారు. దాదాపు రూ. 30 కోట్లతో టెండర్లు ఆమోదించి, కడప రోడ్డు నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు, అలాగే గండిరోడ్డులో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కాగా ఇప్పటికీ రూ. 10 కోట్ల మేర పనులు జరిగాయన్నారు. అయితే రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కాంట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారన్నారు. అసంపూర్తి పనులతో ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. చూట్టు 5 మండలాలకు కేంద్రంగా వేంపల్లె ఉండడంతో అనునిత్యం ప్రజలు వస్తుంటారని తెలిపారు. వందలాది వాహనాలు కూడా తిరుగుతుంటాయని, దీంతో ప్రజా జీవనానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఈ ఆగిపోయిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని వేంపల్లె ప్రజలు కోరుతున్నారన్నారు. అందుకుగాను రోడ్డు భవనాల శాఖ అధికారులకు ఆగిపోయిన పనులు పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ కోరారు.

# "ప్రజాదర్బార్"కు విశేష స్పందన

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం



రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, మేజర్ న్యూస్: రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరై తమ సమస్యలు మంత్రికి తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లా డుతూ గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలు, భూ కబ్జాలపై ఎక్కువ సమస్యలు వస్తున్నాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆగస్టు 15వ తేది నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి శాశ్విత భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. దాదాపు 45 రోజులు పాటు జరిగే రెవెన్యూ సదస్సులు మరింత పకడ్బందీగా నిర్వహిం చేందుకు రెవెన్యూ అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిం దన్నారు. ప్రజలందరూ రెవెన్యూ సదస్సులకు హాజరై తమ సమస్యలు అధికా రులకు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని అధికారులు అందరూ సీరియస్‌గా తీసుకొని ప్రజల సమస్యలు పరిష్కరించా లన్నారు. అన్నమయ్య జిల్లాలో ఇకనుంచి శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు.

# విద్యార్థుల్లో ఉప్పొంగిన దేశభక్తి

## వేలాదిమంది విద్యార్థులతో పట్టణంలో భారీ ర్యాలీ



మదనపల్లె, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి తో విద్యార్థులు, యువత ముందు కు సాగాలని మదనపల్లి నియో జకవర్గం శాసన సభ్యులు షాజ హాన్ బాషా పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక మిషన్ కాం పౌండ్ నుండి ముందస్తు స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన ముందుకు సాగింది. తోలుత మిషన్ కాంపౌండ్ నందు ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థుల తో కలసి నడిచారు. భారీ ప్రదర్శన అగ్రబాగాన డిజే సౌండ్లతో జాతీయభావం చాటి చెప్పే పాటలతో స్ఫూర్తిని రగిలిస్తు వాహనం ముందుకు సాగడం,దానికి తోడుగా పిల్లన గ్రోవులు,చెక్క భజనలు,బళ్లారి డ్రమ్స్, వాయిధ్య బృందాలతో ప్రదర్శన మిషన్ కాంపౌండ్ నుండి టౌన్ బ్యాంకు సర్కిల్,గాంధీ రోడ్డు, బెంగుళూరు బస్టాండ్,మల్లికార్జున సర్కిల్,బిసెంట్ సర్కిల్,అంబేద్కర్ సర్కిల్ మీదుగా ముందుకు సాగింది. ఈ భారీ ప్రదర్శనను పురస్కరించుకొని ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా డిఎస్పీ కొండయ్య నాయుడు పర్యవేక్షణతో సిఐలు, ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు లేకుండా చేశారు. బుధవారం ఉదయం మహిళా సంఘాలు సభ్యులచే పుంగనూరు రోడ్డు మిషన్ కాంపౌండ్ నుండి భారీ ప్రదర్శన ప్రారంభమై వాల్మీకి సర్కిల్,టౌన్ బ్యాంకు సర్కిల్, జ్యోతి థియేటర్ మీదుగా ఇందిరమ్మ సర్కిల్ నుండి బిసెంట్ సర్కిల్‌లో ముగియ నుంది. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజ మాన్యాలకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్, నాదెండ్ల విద్యాసాగర్, నాగూర్ వలి,అపుస్మా జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,విజయ భారతి డాక్టర్ ఎన్.సేతు,జ్ఞానోదయ స్కూల్ కామకోటి ప్రసాద్‌రావు, సాయివిద్యా నికేతన్ శ్రీనివాసరావు,విద్యోదయ శ్రీనివాసులు నాయుడు, వివేకానంద విద్యా మందిర్ కృష్ణప్ప,బ్రహ్మర్షి కేశవరెడ్డి, గౌతమ్ స్కూల్ లక్ష్మీ నారాయణ, బ్రిలియంట్ హైస్కూల్ మొరుంపల్లి సహదేవ రెడ్డి,తోపాటు డి.ఎస్.పి కొండయ్య నాయుడు, పోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ, గురునాథ్ యాదవ్, జెసిబి వేణు, జీవి నాయుడు, విజయమ్మ, భాస్కర్ నాయుడు, శీనా నాయక్, ఎస్టియు నాయకులు ఆర్.వి.రమణ పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా సమస్యలకు పరిష్కారం : ఎమ్మెల్యే శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గంలో నూతనంగా ప్రవేశపెట్టిన గ్రామ సభలు పలు రకాల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. మంగళవారం రైల్వే కోడూరు మండలంలోని మైసూరు వారి పల్లెలో గ్రామసభలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నూత నంగా ప్రారంభమైన గ్రామసభలు ఎన్నో భూసమస్యలకు పరిష్కారాలు దొరుకు తాయని ఆయన అన్నారు. మండలంలో ఈ సభలకు విశేష స్పందన లభిస్తుందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఈ గ్రామ సభలను సద్విని యోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కారం పొందవచ్చని అన్నారు. ఈనెల 21న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరు నియోజక వర్గంలోని మైసూరావారిపల్లెకు విచ్చేస్తున్నారని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయ కులు ముక్కా సాయివికాస్ రెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, గుండయ్య నాయుడు, మైసూరువారిపల్లె సర్పంచ్ సంయుక్త, పిసిఎన్ బ్రదర్స్, జోగినేని మణి, వరికూటి నాగరాజా, తిప్పన రాజశేఖర్ బలిజ సేన నాయకులు పసుపులేటి జయ చంద్ర, అరవింద్, శంకర్ నవీన్, డ్వామా పిడి మద్దిలేటి, జిల్లా వ్యవ సాయ అధికారి చంద్ర నాయక్, వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత, డిపిఓ, ఎంపీడీవో జాషువా, యుఓపిఆర్డి నాగార్జున, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, గిద్దలూరు భాను, పంచాయతీ రాజ్ డిఈ బాల నరసింహులు, ఇరి గేషన్ డి చంగల్‌రాయలు, రాజన్న, ఏపీవో ఉమామహేశ్వరరావు తోపాటు పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన బోనమల



రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం ఉండవల్లిలో ముఖ్యమంత్రి నివాసంలో తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్‌ను రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్‌వలి మర్యాదపూర్వకంగా కలిశారు. మైనారి టీల సంక్షేమ ఆర్థిక అభివృద్ధికి కావల సిన సూచనలతో కూడిన ఒక నివేదిక సమర్పించి చర్చించడం జరిగింది. ఆయనతో పాటు రాజంపేట పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టె చలపతి పాల్గొన్నారు.

# కేశాలు దానం చేసిన చిన్నారి



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్తదానం, ఫుడ్ బ్యాంక్స్, సానిటరి ప్యాడ్ బ్యాంక్స్,బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతో పాటు క్యాన్సర్ భాదితులకు మానసి కంగా అయిన తోడుగా నిల వాలనే గొప్ప ఆశ యంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమంకు మహిళలు, చిన్నారులు స్వచ్ఛందంగా తమ కేశాలను దానం చేసి గొప్ప మనసస్సును చాటు కుంటున్నారు. మదనపల్లె పట్టణానికి చెందిన ధనమ్మ, కృష్ణారెడ్డి కుమార్తె భవష్య హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచింది. కేశాలు దానం చేసిన చిన్నారికి ప్రశంస పత్రాలతోపాటు పూలమొక్క బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందించింది. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవ స్థాపకుడు అబూ బక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితుల తలపెట్టిన కేశాల దానంలో ఇప్పటికి 57 మంది కేశాలు దానం చేశారని,కేశాలు దానం చేస్తున్న మహి ళలు, చిన్నారులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కేశాలు దానం చేసిన చిన్నారి భవిష్య మాట్లాడుతూ కేశాలు దానం చేయడానికి తన కుటుంబ సభ్యులు సైతం ప్రోత్సహించారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, గుణ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు రక్షణ కల్పించాలి

## కలకత్తా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలి హత్య బాధాకరం

## నిందితులకు మరణశిక్ష విధించాలి

## కోవొత్తులతో నిరసన తెలిపిన వైద్యులు




రాయచోటి, మేజర్ న్యూస్: గత శుక్రవారం కలకత్తా ఆర్‌జికార్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యురాలపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన సంఘటనపై మంగళవారం రాయచోటి ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు కొవ్వొ త్తు లతో నిరసన తెలిపారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బంగ్లా వరకు కొనసాగింది. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ శివకుమార్ మాట్లా డుతూ ప్రజలకు సేవ చేయడానికి ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు వైద్య వృత్తి లోకి వస్తారని వారిపై అఘాయిత్యాలకు పాల్పడడం చాలా బాధాకర మన్నా రు. కలకత్తాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యురాలిని దారు ణంగా హత్య చేయడం సమాజం తల దించుకోవాలన్నారు. డాక్టర్లకు రక్షణ లేకుండా ప్రాణానికి హాని జరిగే సంఘటనలు జరుగుతూనే వస్తున్నాయన్నారు. ఈ సంఘటనను యావత్ భారతీయులందరూ ఖండించాల్సిన అవసరం ఉంద న్నారు. రాత్రి వేళలో డ్యూటీలో ఉన్న ప్రతి ఒక్క డాక్టర్‌కు, సిబ్బందికి ఈ సంఘటన గుర్తొస్తుందన్నారు. కలకత్తాలో హత్యకు గురైన వైద్యురాలి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ, ప్రైవేటు ఐఎంఏ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హత్య చేసిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించడంతో పాటు మరణ శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డాక్టర్ మహేష్ కుమార్ రాజు మాట్లాడుతూ డ్యూటీలో ఉన్న వైద్యురాలిని దారుణంగా హత్య చేయడం బాధాకరమన్నారు. ఈ సంఘటనలకు పాల్పడిన వారిపై ప్రభుత్వా లు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమం లో డాక్టర్ జీనోద్ బేగం, డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శ్రావణి డాక్టర్ దేవి ప్రశాంతి, డాక్టర్ అర్చన రెడ్డి, డాక్టర్ రజిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ యుగంధర్, డాక్టర్ ఖదీర్, డాక్టర్ రమేష్ రాజు, డాక్టర్ రామరాజు, నర్సులు పాల్గొన్నారు.

# కలికిరి కెవికే కి చేరుకున్న స్వర్ణోత్సవ జ్యోతి



కలికిరి మేజర్ న్యూస్ : కృషి విజ్ఞాన కేంద్రం స్వర్ణోత్సవ జ్యోతి కలికిరి చేరుకున్నట్లు కెవికె కోఆర్డి నేటర్ డాక్టర్ మంజుల తెలిపారు. మంగళవారం డాక్టర్ గోవింద రాజులు ప్రోగ్రాం కోఆర్డినేటర్, కె వి కె, పెరియవరం నుంచి కెవికె కలికిరికి స్వర్ణోత్సవ జ్యోతి భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా చేరుకున్నదని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. పుదుచ్చేరి నందు తొలిత కృషి విజ్ఞాన కేంద్రం 1974లో స్థాపించ బడినదని తదుపరి కాలంలో ఇప్పటి వరకు 731 కెవికెలను స్థాపించి నట్లు ఆమె తెలిపారు. కెవికె 50 సంవత్సరాలు రైతుల సేవలో పూర్తి చేసుకున్న సంద ర్భంగా "ఐసీఏ ఆర్ " కెవికెలలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహి స్తుందని, మొదటిగా ఈ వేడుకలు పుదుచ్చేరి కేవీకేలో మొదలయ్యాయని, ఈ సందర్భం లో రైతులను ఆహ్వానించి కెవికెల ప్రాముఖ్యతను వివరిస్తూ ఆధునిక వ్యవ సాయ పద్ధతులను వివరిస్తూ చర్చాగోష్టి జరుపుతున్నట్లు ఆమె తెలిపారు. కెవికె,పెరియవరం, నెల్లూరు జిల్లా వారు ఈ వేడుకలు జరుపుకొని స్వర్ణోత్సవ జ్యోతి కేవీకే కలికిరికి మంగళవారం అందజేసినట్లు ఆమె తెలిపారు.

# నిమ్మనపల్లి నూతన ఎంపీడీవోగా రమేశ్ బాబు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: నిమ్మనపల్లె నూతన ఎంపీడీవోగా రమేశ్ బాబు మంగళవారం బాధ్యతలు స్వీక రించారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన షాలెట్ నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో ఏవోగా పని చేస్తున్న రమేశ్ బాబుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్ప గిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో పంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచుల అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## వేముల ఏస్ఐని కలిసిన మండల కన్వీనర్,ఎంపీపీ



వేముల. మేజర్‌న్యూస్: వేముల మండలం ఏస్.ఐ పి.ప్రవీణ్ కుమార్‌ను మంగళవారం ఉదయం వేముల పోలీస్ స్టేషన్ నందు వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల మండలం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు.సార్వత్రిక ఎన్నికల అనంతరం సాధారణ బదిలీలలో భాగంగా వేముల మండల ఎస్సైగా పి.ప్రవీణ్ కుమార్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.అయితే నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.ప్రవీణ్ కుమార్ ను వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,మండల ఎంపీపీ భర్త చల్లా గంగాదేవి వెంకట నారాయణ వైకాపా నాయకులతో కలిసి మంగళవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అందరం కలిసి మండల అభివృద్ధికి కృషి చేద్దామని, పార్టీలకతీతంగా న్యాయబద్ధంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు,ఏస్ఐనీ కలిసిన వారిలో మాజీ ఎంపీటీసీ శ్రీ రామిరెడ్డి,కో ఆప్షన్ మండి మా పీ రా,సర్పంచ్ నాగప్ప, నాగ బుషణం,బస్సు సుబ్బా రెడ్డి,వేమనారాయ రెడ్డి, ఎద్దుల విజయ భాస్కర్ రెడ్డి, గొంధిపల్లె క్రిష్ణ రెడ్డి,శ్రీధర్,లక్ష్మణమరియు వైకాపా నాయకులు కలిశారు.

## ఐక్యూఏసీ బృందానికి వైవీయూ వీసీ ప్రశంసలు



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగివేమన విశ్వవిద్యాలయం ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ సెల్(ఐక్యూఏసీ) బృందానికి ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి అభినందించారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రి త్వశాఖ తాజాగా విడుదల చేసిన నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) -2024లో యోగి వేమన విశ్వవిద్యాలయానికి 51 నుంచి 100 లోపు ర్యాంకు సాధిం చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఐక్యూఏసీ సంచాల కులు డా.ఎల్. సుబ్రహ్మణ్యం శర్మ, కమిటీ ప్రతినిధులు డా. సుభోష్ చంద్ర, డా. కట్టా నరసింహులు, డాక్టరు విజయలక్ష్మి, దా రియాజున్నీసా, డా. లక్ష్మీప్రసాద్, డా. దాక్షాయణి, డా. కట్టా వెంకటేశ్వర్లు ఎన్ఐర్ఎఫ్ ర్యాంకు పత్రాలతో వారు వచ్చి ఉ పకులపతిని ఆయన చాంబరులో కలిశారు. పత్రాలు పరిశీలించిన మీదట ఐక్యూఏసీ బృంద కృషిని కొనియాడారు. ఇదే పనితీరును కొనసాగించాలని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రతిభ, ప్రమాణాల వాస్త వికరూపం ఈ ర్యాంకు అని భవిష్యత్తులో మొదటి ఏబైలో ఉండేందుకు కృషి చేయాల్సి ఉందన్నారు. ఈ ర్యాంకు సాధనలో అధ్యాపకుల కృషి కొనియాడదగినదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కులసచివుల ఎ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి ఐక్యూఏసీ బృందాన్ని అభినం దించారు. విశ్వవిద్యాల యానికి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు పట్ల విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, స్కాలర్లు సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

తొండూరు మేజర్ న్యూస్ : తొండూరు మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రావులకోలను నారాయణమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విష్ణు ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు. సమస్యలు ఏమైనా ఉంటే సభ దృష్టికి తీసుకురావాలన్నారు.

## అరాచక శక్తులను వదిలే ప్రసక్తే లేదు

### ఎస్పీ హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: అరాచక శక్తులను వదిలే ప్రసక్తే లేదని ఎస్పీ హర్షవర్దన్ రాజు తేల్చి చెప్పారు. పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. మండల పరిధిలో శాంతి భద్రతల విషయమై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మట్కా, జూదము, ఇసుక అక్రమ రవాణా, ఎర్రచందనం రవాణా తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను తుద ముట్టిస్తామని తెలిపారు. రానున్న వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సత్ ప్రవర్తన కలిగేలా వర్గ నాయకులకు కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. పరస్పర కక్షలకు స్వస్తి పలకాలని, లేని పక్షంలో తమదైన శైలిలో చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ శాంతియుత జీవనం అవలంబించాలన్నదే పోలీస్ యంత్రాంగం ముఖ్య ఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో పులివెందుల డిఎస్పి మురళి నాయక్, సీఐ గోవిందరెడ్డి, ఎస్సై కృష్ణ పాల్గొన్నారు.

## అధ్వానంగా రోడ్లు..

### పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు



తొండూరు,మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల రోడ్లు అధ్వానంగా తయారు కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల మరమ్మతు,కొత్త రోడ్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా వాస్తవంగా మాత్రం గ్రామీణ రోడ్లలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదు. కడప జిల్లా తొండూరు మండలం ఇనగలూరు గ్రామం నుంచి గంగనపల్లె కు వెళ్లే రోడ్డు మొత్తం పూర్తిగా అధ్వాన్నంగా తయారై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోందని ఇనగలూరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరానికి నాలుగు పదుల దూరంలో ఉన్న ఇనగలూరు రోడ్ల పరిస్థితి ఇంత దారుణంగా ఉండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ జెండాలతో ర్యాలీ




చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల జాతీయ నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ జెండాలను చేపట్టి కడప పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. భారతమాతాకి జై వంటి నినాదాలతో తమ దేశభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్ .నూర్జహాన్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి .రాజారావ్ , హబీబుల్లా,శివ హరిప్రసాద్ రెడ్డి,వెంకట్రామి రెడ్డి,సుధాకర్ రెడ్డి,చంద్రమౌళి,అమృతరాజు,శివరామి రెడ్డి ,యోగీశ్వర్ రెడ్డి,శేషాద్రి శేఖర్ తదితర అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 16న శ్రీ చక్ర మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహా సంప్రోక్షణ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని స్థానిక నూతన ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ చక్ర సహిత శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు మహా సంప్రోక్షణ , 12వ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తూగుట్ల రామచంద్రారెడ్డి ,కమిటీ కార్యవర్గం తెలియజేశారు. ఈనెల 14వ తేదీన పంచలోహ శ్రీ చక్ర ప్రతిష్ట అమ్మవారి ఆలయంలో గణపతి పూజ, స్వస్తివాచన, కళశ స్థాపన కార్యక్రమాలు ఉంటాయి. అలాగే అగ్నిప్రతిష్ట మహాగణపతి హెూమం నిర్వహిస్తారు. 15వ తేదీ గురువారం వివిధ పుణ్య నది జలాల పంచగవ్య, సుగంధ ద్రవ్య సహిత బింబశుద్ధి, మహా స్నపనం, అష్టోత్తర కలశాభిషేకం, శ్రీమన్నారాయణ మహాలక్ష్మిల సుదర్శన హెూమము, ధాన్యాధి వాసములు నిర్వహిస్తారు. 16వ తేదీన శుక్రవారం బ్రహ్మ ముహూర్తమున శ్రీ చక్ర యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, శ్రీ మహాలక్ష్మిసరస్వతి దుర్గ లలిత హెూమములు ,108 రకముల వివిధ ఫల ,పుష్ప సుగంధ ద్రవ్య పట్టు వస్త్ర వాయన సహిత మహా పూర్ణాహుతి, శిఖర కళశాల సంప్రోక్షణ, మహా నివేదన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం నుంచి భక్తజనులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు .మహిళలకు అమ్మవారి ప్రసాదం గాజులు ,కుంకుమ ఇవ్వబడును .ఈ కార్యక్రమాలు అర్చకులు హనుమంతరావు ఆధ్వర్యంలో పంచాంగం రామ్ కుమార్ శర్మ నేతృత్వంలో వేద పండితుల సహకారంతో నిర్వహిస్తారు అని చైర్మన్ తెలిపారు. సాయంత్రం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కోలాటాలు, వివిధ మంగళ వాయిద్య ధ్వనులతో ఇతర సంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామపంచాయతీలో పులివెందుల మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి పర్యటించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో అరటి పంటను సందర్శించి వాటిలో వినూత్న పద్ధతిలో పలు పంటల విధానములు టమోటా బంతి చూసి ఆమె సంతోషం వ్యక్తం చేయడం జరిగింది రైతులతో ముఖాముఖిగా మాట్లాడినప్పుడు ప్రకృతి వ్యవసాయం ఎలా చేశారు చేయడం వల్ల మీకు లాభాలేమి అని అడగడం జరిగింది అప్పుడు రైతులు డెమోగా జీవామృతాన్ని తయారుచేసి చూపించడం జరిగింది జీవామృతం వాడడం వల్ల రసాయనాల ఖర్చు తగ్గి భూసారాన్ని పెంచుకుని పంటలు బాగా వచ్చి దిగుబడి పెరగడం ఆదాయాన్ని పెంపొందించుకోవడం మంచి నాణ్యమైన ఉత్పత్తులను పండించడం వలన మంచి ధర పలికి మాకు మంచి ఆదాయం కూడా రావడం జరిగింది అని రైతులు చెప్పడం జరిగింది ఈ విధంగా ఈ గ్రామాలు ఎంతమంది రైతులు చేస్తున్నారు అని వ్యవసాయ అధికారి అడగగా ప్రతి ఒక్క రైతు కూడా ఇదే పద్ధతుల్లో ఆచరిస్తున్నారు అని రైతులు అన్నారు వ్యవసాయ శాఖ నుండి కూడా ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని అధికారులు కూడా తెలియజేస్తున్నారు కాబట్టి రైతులందరూ కూడా ఇదే పద్ధతులు చేసి ఆరోగ్యాన్ని భూమిని బాగుపడుతుంది అని వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేసి ఫీల్డ్ విజిట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నరసింహ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుభాని, పాల్గొన్నారు.

# 16న సామూహిక వరలక్ష్మి వ్రతం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఈ నెల 16వ తేదీ అనగా శుక్రవారం శ్రీయోగ భోగేశ్వర స్వామి దేవస్థానం (మడికయ్యల శివాలయం)లో సామూహిక వరలక్ష్మి వ్రతం నూతనంగా నిర్వహించడం జరుగుతోందని ఆలయ ప్రధాన అర్చకులు టి.విశ్వేశ్వరప్రసాద్ తెలిపారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ శ్రావణ శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు శ్రీయోగ భోగేశ్వర స్వామివారి దేవస్థానం (మడికయ్యల శివాలయం) నందు సామూ హిక వరలక్ష్మి వ్రతం ప్రారంబిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ వ్రతం స్త్రీల సౌభాగ్యం కోసం చేసే వ్రతమన్నారు.కావున ఆసక్తి కలిగిన మహిళా భక్తులు దేవాలయము నందు సంప్రదించి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పట్టణ ప్రజలు, భక్తాదులు ఈ వరలక్ష్మి వ్రతానికి తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.

# ప్రతి ఇంట జెండా ఎగరాలి



సుండుపల్లె మేజర్ న్యూస్ హర్ ఘర్ తిరంగా ఆగస్ట్ 15 వ తేదీన ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ రోజు సుండుపల్లె మండలంలో రెడ్డిచెర్ల శంకర్ ఆధ్వర్యం లో భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది. నంద్యాల రెడ్డిరాణి, జానం బాలాజీ యాదవ్ పాల్గొని మండలంలో చైతన్యం తెప్పించడానికి అందరిని ఉత్తేజ పరిచి దేశాసేవలో పౌరులంతా ముందుండాలని తెలియజేశారు. రెడ్డిచెర్ల శంకర్ మాట్లాడుతూ 78 సంవత్స రాలు పూర్తి చేసుకొన్న స్వాతంత్ర్య ఉద్యమానికి ఎంతో మంది త్యాగధనుల ప్రతి రూపమే మనం ఇవాళ నడి యాడుతున్న భారతదేశమని, యావత్ దేశాలన్నీ మన దేశం వైపే చూస్తున్నాయని, దేశ నలుమూలల భారతదేశ కీర్తిని చాటిన మహాను భావులందరికి భారతదేశ పౌరులంతా రుణపడి ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో నంద్యాల సిద్దేశ్వర్, రఘు,సునీల్, శ్రీను, పవన్, వేములయ్య, రామ్, శ్యామ్, కిషోర్ పాల్గొన్నారు.

# వర్షం కోసం పాత బావి వద్ద పూజలు





లింగాల మేజర్ న్యూస్: తాతిరెడ్డి పల్లె గ్రామంలో వర్షం కోసం ఆ పాత బావి వద్ద సోమ వారం పుణ్య దానం చేయించడం జరిగిందన్నారు. ఇలా చేస్తే తప్ప కుండా వర్షం వస్తుందని ఆ గ్రామస్తుల నమ్మకం పూర్వం నుండి ఒక ఆనువాయితీగా చేస్తుంటామన్నారు. చానా ఒరుపు వచ్చి వర్షం రానిపక్షంలో గ్రామస్తులంతా వెళ్లి పాత బావి వద్ద బావిలో పూడిక తీసి అనంతరం ఒక బ్రాహ్మణునితో బావి వద్ద పుణ్యాదానం చేస్తే తప్పకుండా వర్షం వస్తుందని ఆ గ్రామస్తుల ఒక పెద్ద నమ్మకమని గ్రామ ప్రజలు అన్నారు. సోమవారం అలా చేసిన వెంటనే సోమవారం సాయంత్రం వర్షం వచ్చిందన్నారు. మంగళవారం రోజున ఆ గ్రామంలో మహిళలు అందరూ కలిసి పెద్ద ఎత్తున గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాతిరెడ్డి పల్లె గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మినీ బస్ బోల్తా వ్యక్తి మృతి





లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామ సమీపాన శ్రీ సత్య సాయి జిల్లా తాడిమర్రి మండలం దాడి తోట సమీపంలో పులివెందుల నుండి అనంతపురం వైపు వెళుతు న్న మినీ బస్సు ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి రోడ్డు మరమ్మతులు సరిత లేక మినీ బస్సు బోల్తా మినీ బస్సులో ప్రయాణిస్తున్న సింహాద్రిపురం మండలం కసునూరు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బోనాల హరి కుమార్ అనే వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందగా మరో 10 మంది దాకా గాయాల పాయలయ్యారు. గాయ పడిన వారిని పులివెందుల ఏరియా హాస్పిటల్‌కి తరలించామన్నారు. తాడి మర్రి మండలం పోలీసు వారు కేసు నమోదు చేశామన్నారు.

# సహకార పరపతి సంఘాల్లో ప్రతి రైతుకు ఓటు నమోదు చేయించాలి

## జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



రామాపురం మేజర్ న్యూస్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో అర్హులైన రైతులు ప్రతి ఒక్కరకి ఓటు హక్కు నమోదు చేయించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. మంగళ వారం రామాపురం మండలం లోని సరస్వతీపల్లె కొలిమివాండ్లపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రన్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరిమితి సంఘాల్లో రైతులు తీసుకుంటున్న రుణాలు వాటి స్థితిగతులను పరిశీలించారు అనంతరం ఈ పరపతి సంఘాల్లో రైతులు తీసుకుంటున్న రుణాలకు సంబంధించి వారి ఓటు హక్కు గురించి అక్కడున్న అధికారులు మాజీ అధ్యక్షులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతుకు సంబంధించి వారి వివరాలు ఆన్లైన్ చేయకపోవడం పట్ల సంబంధిత సహకార పరిమితి సంఘం అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతులందరూ కలిసి ఆ సహకార పరిమితి సంఘంలో డైరెక్టర్లను ఎన్నుకుంటారు. డైరెక్టర్లు అందరూ కలిసి అధ్యక్షున్ని ఎన్నుకోవాల్సి ఉం టుంది. ప్రతి రైతుకు సంబంధించిన వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రామాపురం తహశీల్దారు రామాంజ నేయులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవి సహకార పరిమితి సంఘం సరస్వతి. పల్లె మాజీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి. బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లకు అవగాహన



కలికిరి మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు,సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం కలికిరి పోలీస్ స్టేషన్ నందు ఆయన ఆటో డ్రైవర్స్‌ను స్టేషన్కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇస్తూ ఆటోను ఎక్కడ పడితే అక్కడ అడ్డదిడ్డంగా నిలపరాదని, ట్రాఫిక్‌కి అంతరాయం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని, తాగి డ్రైవింగ్ చేయకూడదని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు తెలియ పరచమని, రైతులకు సంబంధించి ఎవరైనా వైర్లు దొంగతనం చేసి ఆటోలో తీసుకుని వెళుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే తెలియపరచాలని, ప్రతి ఒక్కరూ పోలీస్ స్టేషన్ నందు వాహనంవివరాలు ఇచ్చి పోలీస్ నెంబర్లు తీసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మధుసూదనాచారి, హెడ్ కానిస్టేబుల్ కొండప్ప పాల్గొన్నారు.

# గర్భకోశ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రామాపురం మేజర్ న్యూస్: చూడి పశువులు గర్భకోశ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని కడప జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్య నిర్వ హణ అధికారి జీ.రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని చిట్లూరు గ్రామం చెనిక్కాయల పల్లెలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ మరి జిల్లా పశుగణాభివృద్ధి సంఘం పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశువుల గర్భకోశ వ్యాధులు వాటి చికిత్స శిబిరం నిర్వహించారు ఈ శిబరం నందు 35 రకాల పశువులకు వచ్చు గర్భకోశ వ్యాధులు 10 చూడి పరీక్షలు నిర్వహించి వాటికి చికిత్స అందించడం జరిగింది. కడప జిల్లా పశు గణభివృద్ది సంఘం కార్య నిర్వహణ అధికారి జీ .రమేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యద సూదులు వినియోగించుకోని 90శాతం పేయ దూడలు పుట్టు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉప పంచులకులు మాల కొండయ్య మాట్లాడుతూ త్వరలో జరగబోయే గాలికుంటు నివారణ టీకాను రైతులు ఉపయోగించు కోవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమం నందు లక్కిరెడ్డి పల్లి సహాయ సంచులకులు, సుధీర్ నాథ్ బెనర్జీ పశు వైద్యాధికారి శివరామిరెడ్డి, రామాపురం మందల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి సిబ్బంది పాల్గోన్నారు

# రూ.46 వేలు విలువైన గంజాయి స్వాధీనం

## 12 మంది అరెస్ట్



మదనపల్లె, మేజర్ న్యూస్ : గంజాయి ముఠాపై పోలీసులు మెరుపు దాడులు చేశారు.ఈ దాడిలో గంజాయి సేవిస్తున్న 12 మంది యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ.46 వేలు విలువగల రెండు కిలోల గంజాయి,రూ.14.400 విలువగల గంజాయిని సేవించేందుకు ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు మంగళవారం స్థానిక తాలూకా పోలీస్ స్టేషనులో కేసు వివరాలను డిఎస్పి కొండయ్య నాయుడు, రూరల్ సీఐ రమేష్,తాలూకా సిఐ శేఖర్ వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం ఎంతో కృతనిశ్చయంతో ఉందని,అందుకనుగుణంగా పోలీసు శాఖ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో మదనపల్లి మండలం,కోళ్లబైలు పంచాయతీ సమీపంలోని చెట్ల పొదల్లో గంజాయి బ్యాచ్ ఉన్నట్లు సమాచారం రావడంతో తాలూకా సిఐ శేఖర్ సిబ్బందితో దాడులు చేసి గంజాయి సేవిస్తున్న 12 మందిని మదనపల్లి తహసిల్దార్ ఖాజాబీ సమక్షంలో అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.వీరి వద్ద నుంచి రెండు కిలోల గంజాయి,వాటిని ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.విచారణలో రాయచోటి మండలం,కోన ప్రాంతానికి చెందిన మౌలా అనే వ్యక్తి నుంచి గంజాయిని తీసుకొస్తున్నట్లు గంజాయి సేవిస్తున్న యువకులు వెల్లడించినట్లు డిఎస్పి తెలిపారు.ఈ కేసులో మదనపల్లె పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన యువకులు పట్టుబడడం గమనార్హం. పట్టుబడ్డవారిలో గణేష్, బాలాజీ, సునీల్ కుమార్, కిషోర్ కుమార్, కళ్యాణ్, శివశంకర్, శ్రీనివాసులు,జగదీష్,వెంకటేష్,నిరంజన్,విష్ణు,బాబా ఫక్రుద్దీన్ తదితరులు ఉన్నారు.వీరందరూ కేవలం పాతికేళ్లలోపు వయసు వారు కావడమే విచారకరం. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎక్కడైనా సరే మత్తుపదార్థాలు గంజాయి లాంటివి విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఒకసారి కేసులు నమోదైన తర్వాత మార్పు రాకపోతే వారిపై రౌడీషీట్లు తెరుస్తామని,అప్పటికీ మారకపోతే పీడీ యాక్ట్ కూడా నమోదు చేసి గంజాయి రహిత ఆంధ్ర రాష్ట్రానికి కృషి చేస్తామని తెలిపారు.ఎక్కడైనా సరే గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని కోరారు.

# ఫ్రీ హెూల్డ్ భూముల రీ వెరిఫికేషన్ పక్కాగా జరగాలి

## అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్



రామాపురం మేజర్ న్యూస్ అసైన్మెంట్ రీహెూల్డ్ భూముల రి వెరిఫికేషన్ పక్కాగా జరగాలని అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. మంగళవారం ఉదయం రామాపురం మండలం గోపగుడిపల్లి గ్రామంలో ఫ్రీ హెూల్డ్ భూముల రీవెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా సంయుక్త కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్... ఫ్రీ హెూల్డ్ భూముల రీవెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా జరగాలని ఎటువంటి తప్పులు లేకుండా చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ పరిశీలనలో రామాపురం తాసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ హెూల్డ్ భూములను సమగ్రంగా పరిశీలించండి



సుండుపల్లి, మేజర్ న్యూస్ ఫ్రీ హెూల్డ్ భూములపై సమగ్రంగా విచారణ జరిపాలని సబ్ కలెక్టర్ నైదియాదేవి ఆదేశించారు. మంగళవారం పులిమేరపల్లి గ్రామంలో ఫ్రీ హోల్డ్ భూములను సబ్ కలెక్టర్ నైదియా దేవి పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో భూములను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఫ్రీ హెూల్డ్ భూము లపై అధికారులు పరిశీలించి ఎటువంటి అవకతవకలు లేకుండా నివే దికలు పంపాలని ఆదేశించారు. ఆమె వెంట తాహసిల్దార్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# తవ్వింది కొండంత ... తేలింది గోరంత

## మామ అనిపించిన అధికారులు ....తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ





కురబలకోట,మేజర్ న్యూస్ : కురబలకోట మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల సామాజిక తనికీల్లో అయ్యింది అనిపించేసారు. తవ్వింది కొండంత అయితే దొరికింది పిసరంత అన్న చందంగా మండలంలో సామాజిక బృందం 22207 రూపాయలు మాత్రమే దుర్వినియోగం ఐనట్లు తేల్చారు. మండలంలో ఉపాధి హామీ పథకం లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన అన్ని పనులకూ 6.84 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో పనివేతనాలకు 4. 83 కోట్లు ఖర్చుచేయగా మెటీరియల్ కంపోనెంట్ కింద 2.01 కోట్లు ఖర్చు చేశారు. ఆర్.డబ్లు.ఎస్,సర్వశిక్షా అభియాన్,పంచాయతీ రాజ్ అన్ని కలిపి ఖర్చు చెయ్యడమైనది దీనికి గాను మస్టర్ల మెజర్మెంట్ నందు చిన్నచిన్న పొరపాట్లవలన 20297 రూపాయలు రికవరీకీ పథక సహాయ సంచారకులు రవికుమార్ ఆదేశించడమైనది.మామిడి మొక్కలు అవెన్యూ ప్లాంటేషన్ తిరిగి నాటించు కోవాలని ఆదేశించారు.పని ప్రదేశం వద్ద సమాచార బోర్డులు ఏర్పాటు చేసు కోవాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యాక్రమంలో ప్రొసీడింగ్ అధికారి రవి కుమార్, ఏ.పి.డి. మధుబాబు, జిల్లావిజిలెన్స్ అధికారి ప్రకాష్, డీపీఎం ధర్మరాజు, ఎస్.ఆర్.పి సుబ్బారావు, జడ్పీటీసీ బైసాని జ్యోతి, దాటంవారిపల్లి, పిఛలవాండ్లపల్లి సర్పంచ్లు వెంకటరమణ రెడ్డి,సురేంద్ర,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్రయాదవ్, ఎంపీటీసీ వైజి.సురేంద్ర,మాజీ ఎంపీపీ భూమి రెడ్డి,ఎంపీడీఓ హరిప్రసాద్ అధికారులు,మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలకు జాతీయ స్థాయి గుర్తింపు

## - దేశ అత్యుత్తమ విద్యాసంస్థల జాబితాలో చోటు



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లులోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల)కు జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమ విద్యాసంస్థల జాబితాను కేంద్ర విద్యాశాఖ తాజాగా విడుదల చేసింది.అందులో కళాశాలకు ఇంజనీరింగ్ కళాశాలల విభాగంలో 201 నుంచి 300 స్థానం కళాశాలగా గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) కింద యూనివర్సిటీలు, కాలేజీలు,రీసెర్చ్ ఇన్స్టిట్యూషన్లు, ఇంజినీరింగ్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, మెడికల్ ఇలా మొత్తం 13 విభాగాల్లో ర్యాంకులకు ప్రకటించారని, అందులో కలశాలకు ఈ ఘనత లభించిందని ఆయన అన్నారు. విద్యాసంస్థల్లో అందిస్తోన్న విద్యాబోధన, కల్పిస్తున్న సౌకర్యాల ఆధారంగా కళాశాలకు ఈ ర్యాంకును కేంద్ర ప్రభుత్వం ప్రకటించిం దన్నారు.అందులో ఘనత సాధించినందుకుగాను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల అధ్యాపకులకు,విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శరవేగంగా డ్రైనేజీ కాలువ పూడికతీత పనులు

## ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ బాషా



కమలాపురం మేజర్ న్యూస్: నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి చలువతో కమలాపురం నగర పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళన శరవేగంగా జరుగుతోందని ముస్లిం మైనార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు ఖాదర్ బాషా తెలిపారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రస్తుతం నగర పంచాయతీలోని రఖా కాలువ పూడికతీత పనులు గండ్లూరు కాలనీ నుండి పుట్లంపల్లె వరకు పూర్తి అయిందని మరియు బీడీ కాలనీలోని ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర డ్రైనేజీ కాలువలోని చెత్తను పూర్తిగా తొలగించి నీరు నిలవకుండా చెయ్యడం జరిగినది అని తెలిపారు. అలాగే, కమలాపురం రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర ఎప్పటికీ అప్పుడు నీటిని తొలగించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చెయ్యడం జరుగుతోందని తెలిపారు. కమలాపురం అభివృద్ధికి ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి కట్టుబడి ఉన్నారని అన్ని విధాల సహాయ సహకార అందిస్తున్నారు ముఖ్యంగా నగర పంచాయతీని మోడల్ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలన్నదే ఆయన ఉద్దేశం అన్నారు గత ప్రభుత్వంలో నగర పంచాయతీ అన్ని విధాల వెనకబడిందని అభివృద్ధి ఎక్కడ కనిపించలేదని ఐదు సంవత్సరాల పాటు కమలాపురం నగర్ పంచాయతీని అభివృద్ధి చేయకుండా కాలయాపన చేశారన్నారు డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా ఏర్పాటు చేశారని నామ్ కే వాస్తుగా పనులు చేపట్టి బిల్లులు చేసుకున్నారన్నారు ఇక్కడే గాని డ్రైనేజీ వ్యవస్థలో పూర్తి కాలేదని వర్షాకాలంలో వర్షపు నీరంతా రోడ్లపై నిలుస్తుందని దాని వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తానే ఎమ్మెల్యే చొరవ తీసుకొని అసంపూర్తిగా డ్రైనేజీ కాలువ పనులను చేపట్టే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచన సలహాలు ఇచ్చారని ఆయన సూచనలు మీరకే ఈ పనులు ప్రారంభిస్తున్నామన్నారు తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అనేది అందరికీ తెలిసిందన్నారు ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో కమలాపురం మండల అధ్యక్షులు శిరిగి రెడ్డి రాఘవరెడ్డి , మాజీ ఎంపీటీసీ చదిపిరాళ్ళ వాసుదేవరెడ్డి, తలపనూరు గంగిరెడ్డి నాయకులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ పతాక ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న ఆదినారాయణ రెడ్డి, భూపేష్ రెడ్డి




జమ్మలమడుగు రూరల్, మేజర్న్యూస్ : ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కడప కోటిరెడ్డి సర్కిల్ నుండి 7 రోడ్స్ గోకుల్ సర్కిల్ మీదుగా 1 టౌన్ గాంధీ విగ్రహం వరకు జాతీయ పతాకంతో(హర్ ఘర్ తిరంగా) కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ , ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# 15 న మూడు ప్రభుత్వ పథకాలు అమలు

## జన సేన సీనియర్ నేత దాసరి రవిశంకర్



కడప ఏడురోడ్లు, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ 6 లో భాగంగా ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భం గా అన్నక్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,తల్లికి వందనం పథకాలు అమల్లోకి రానున్నాయని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గం సీనియర్ నాయకులు దాసరి రవిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్న క్యాంటీన్ లు ప్రారంభించడం పట్ల ప్రజలలో హర్షం వ్యక్తమవుతోందిని చెప్పారు. అలాగే మహిళల సౌకర్యార్థం ఉచిత బస్సు ప్రయాణంపై మహిళా లోకం సంతోషం వ్యక్తం చేస్తోంద న్నారు ముఖ్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పిల్లల భవిష్యత్తు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు ఈనెల 21 వతేదీ తమ పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ రైల్వే కోడూరుకు రాబోతున్నారని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ



రాయచోటి, మేజర్ న్యూస్: "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం రాయచోటిలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి కలెక్టరేట్ ఆవరణంలో డిఆర్ఓ సత్యనారాయణ రావు, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, డీఈవో శివ ప్రకాష్ రెడ్డి, డిఎస్పి రామచంద్ర రావు, డిఎఫ్ఓ అనిల్ కుమార్తో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ నుంచి అన్నమయ్య సర్కిల్ మీదుగా మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో శ్రీ చైతన్య హై స్కూల్, రాజు హై స్కూల్, గిరిజన పాఠశాల, సాయి హై స్కూల్, సాయి ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, విద్యాసంస్థల నుంచి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞను "త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తామని, స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని గౌరవిస్తామని, భారతదేశ అభివృద్ధి మరియు పురోగతికి అంకితం అవుతామని" జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ముగించారు.



# ప్రజా నాయకుడు అజాతశత్రువుకు వైభవంగా జన్మదిన వేడుకలు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి ఉప సర్పంచ్ ఉమా మహేశ్వర రెడ్డి నిజాయితీ పరోపకారం సమస్యలను పరిష్కరించడంలో ముందు చూపుతో వ్యవహరిస్తు శత్రువులను కూడా ప్రేమించే మంచి మనసిజన్మదిన వేడుకలు చిట్వేలిలో అత్యంత వైభ వంగా జరిగాయి ముఖ్యంగా మహేష్ అన్న టీం పేరుతో ఏర్పాటు అయిన యువత కొంతమంది పాత్రికేయ మిత్రులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు కేక్ కట్ చేయించి శాలువతో సత్కరించడం జరిగింది చిట్వేలి పట్టణంలో మహేశ్వర్ రెడ్డి లాంటి వ్యక్తి సర్పంచిగా ఉండటం వల్ల చాలామంది పేద ప్రజలకు న్యాయం జరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు ఆయన ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన అభిమానులు చిట్వేలి ప్రజలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో మహేష్ అన్న టీం సభ్యులు హజరత్ రెడ్డి నరసింహ శివ నవీన్ పాత్రికేయ మిత్రులు అంబారపు రాము జనార్ధన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# నలుగురు పందెం రాయుళ్లు అరెస్ట్

పుల్లంపేట, మేజర్ న్యూస్‌బీ పుల్లంపేట మండలంలో కోడిపందాలు ఆడుతున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుండి ఒక కోడి కొంత సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు పుల్లంపేట ఎస్సై మోహన్ కుమార్ తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తన సిబ్బంది తో పుల్లంపేట మండలం గోలవారిపల్లి సమీపంలోని ఒక మామిడి తోటలో కోడిపందెం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఒక కోడి పుంజును మరియు 5,100 డబ్బును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసామని ఆయన తెలియజేశారు.

# ప్రజామోదం మేరకే సంఘమిత్రగా విజయమ్మకు అవకాశం



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: నిమ్మనపల్లె మండలం అగ్రహారం పంచా యతీకి చెందిన వైసిపి నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పిర్యాదు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్, నిమ్మనపల్లె మాజీ మండల అధ్యక్షులు మల్లికార్జున, పార్టీ మాజీ అధ్యక్షులు రాజన్న ఎద్దేవా చేశారు. డ్వాక్రా గ్రూపు మహిళలు, స్థానిక ప్రజల ఆమోదంతో విజయమ్మను సంఘ మిత్రగా తిరిగి విధులలోకి తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. నిమ్మనపల్లి ఏపిఎం రజనీ దొంగ సంతకాలతో సంఘమిత్ర మాధవిని తొలగించడం జరి గిందని చెప్పాడం హాస్యాస్పదంగా వుందన్నారు. వాస్తవాలు గుర్తించకుండా అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేయడాన్ని తప్పు పట్టారు. గతంలో వైసిపి వారి వేధింపులకు సంఘమిత్రగా పని చేస్తున్న విజయమ్మను వేధింపులకు గురి చేసి నానా ఇబ్బందులు పెట్టడం జరిగిందని, వారి వేధింపులకు ఆత్మహత్య యత్నం చేసిందని గుర్తు చేశారు. అదే సమయంలో టిడిపి వారు విజయమ్మకు అండగా నిలచి భరోసా కల్పించడం జరిగిందని వివరించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటానే విజయమ్మకు అవకాశం కల్పిస్తే దానిని జీర్ణించుకోలేని వైసిపి నాయకులు జిల్లా కలెక్టర్ కు ఎపిఎం రజనీ పైన తప్పుడు పిర్యాదు చేసారని, దానిని ఖండించారు. వైసిపి వారు వాస్తవాలు గ్రహించాలని సూచించారు.

## ఎమ్మార్వో లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్డీఏ కూటమి నాయకులు

మైలవరం మేజర్ న్యూస్ మైలవరం మండలం నూతన ఎమ్మార్వో లక్ష్మీ నారాయణను వద్దిరాల ఎన్డీఏ కూటమి నాయకులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం నందు పూలమాలవేసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. తదనంతరం నూతన ఎమ్మార్వో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండల పరిధిలోని భూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే భూ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వద్దిరాల సింగన పల్లె నీలకంఠారెడ్డి, కైప సుధీ రెడ్డి, లాయర్ సూర్య పెద్దిరాజు యాదవ్, వెంపలాకు బాలరాజు యాదవ్, షట్కారి గంగరాజు యాదవ్, వద్దిరాల హైస్కూల్ స్కూల్ కమిటీ చైర్మన్ కోర్రపాటి హరి,షట్కారి హరి, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవ వేడుకలకు తరలిరండి

## – బ్రహ్మ కుమారిల మదనపల్లి ఇంచార్జి బికే పద్మావతి




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణంలో ఈనెల 15 వ తేదిన బ్రహ్మ కుమారిల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయని బ్రహ్మ కుమారిల మదనపల్లి ఇంచార్జి బికే పద్మావతి తెలిపారు.మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాజయోగి బికే శాంత కృష్ణ,గోవర్ధన్ లతో కలసి ఆమె మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో బ్రహ్మ కుమారిల సంస్థ ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కుంటోందని వెల్లడించారు.గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక చిత్తూరు బస్టాండ్ నందు గల బొంతల వారి సత్రం నందు స్వర్ణోత్సవ వేడుకలు జరుగుతాయని ప్రకటించారు.మదనపల్లెలో బ్రహ్మకుమారిల యొక్క విజయవంతమైన ప్రయాణాన్ని అందరూ కలిసి జరుపుకుందామని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి బెంగుళూరు సబ్ జోనల్ ఇంచార్జి రాజయోగిని బికే అంబికా, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,డియస్పి కొండయ్య నాయుడుతో పాటు పలువురు ప్రముఖులు హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు.రాజయోగి బికే శాంత కృష్ణ మాట్లాడుతూ ప్రజాహిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం అనేక మందిలో మార్పును తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకు వచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తూ సద్గుణాలతో మానవుడు సంతోషంగా ఉండేలా మార్పును తీసుకురావడానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

# దేశభక్తి పెంపొందించేలా హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా బ్యానర్ పై రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ సమైక్యతను సమగ్రతను కాపాడటం మనందరి భాద్యతని, ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జిల్లాలో ఈనెల 9 నుండి 15 వరకు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. ఇందు లో భాగంగా స్వచ్ఛంద సంస్థలు, యువత భాగస్వాములై దేశ సమగ్రతను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమములో అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

# హ్యాండ్ బాల్ జిల్లా స్థాయి బాలికల జట్టు ఎంపిక



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి లో జరిగిన ఉమ్మడి కడప జిల్లా హ్యాండ్ బాల్ సెలక్షన్లకు వివిధ పాఠశాల నుంచి విద్యార్థినులు విచ్చేయగా అందులో ప్రతిభ కనపరిచిన క్రీడాకారినులను రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక చేయడం జరిగింది అందులో ఎక్కువ మంది విద్యార్థులు టి సుండుపల్లె నుంచి ఎన్నిక కావడం సంతోషదాయకమని అందుకు కృషిచేసిన పీడీలు రాధా రాణి మరియు రవీంద్రనాథ్ రాజులను హెచ్ఎం వి జయన్న అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వేంపల్లి, గండి నుండి వచ్చిన పీడీలు హ్యాండ్ బాల్ కోచ్ మహేష్ పాల్గొన్నారు ఈనెల 17 18వ తేదీలలో కదిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాజట్టు పాల్గొననుంది

# ప్రజా సమస్యల పరిష్కారమే టిడిపి లక్ష్యం : పంతగాని



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే టిడిపి పని చేస్తున్నదని రైల్వేకోడూరు తెలుగు దేశం పార్టీ యువ నాయకులు పంత గాని నరసింహ ప్రసాద్ తెలియ జేశారు. మంగళవారం రాష్ట్ర రాజధాని టిడిపి కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో కలిసి కేంద్ర పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రం నలు మూలల నుండి వచ్చిన ప్రజల సమస్యల తీర్చడమే ధ్యేయంగా నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. అక్కడికక్కడే చాలా సమస్యలకు పరిష్కార మార్గం చూపడంలో ఈ గ్రీవెన్స్ సెల్ ఎంతో ఉపయోగపడుతుందని పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు చంద్రబాబు నాయుడు అంటేనే సమస్యలకు పరిష్కారమార్గం అని అన్నారు.

# అగ్రిల్యాబ్‌ను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి: చంద్ర నాయక్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న వ్యవసాయ పరిశోధన ల్యాబ్‌ను జిల్లా వ్యవసాయ సంచా లకులు చంద్ర నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ల్యాబ్ నందు పనితీరు ఎలా ఉన్నది ప్రయోగశాల పరిస్థితులు ను ఆయన క్షుణ్ణంగా వాకబ్ చేశారు. ముఖ్యంగా రైతుల సమస్యలను ల్యాబ్ నందు క్షుణ్ణంగా పరిశీలించి వారికి అవసరమైన అందించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పసిడి పంటలకు ప్రసిద్ధి చెందిందని ,ముఖ్యంగా ఆదర్శవంతమైన రైతులు అన్నిటికీ అందుబాటులో ఉండి రైతులను రాజులుగా చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా మైసూరు వారి పల్లె నందు మామిడి తోటలోని పలు రకాల పంటల పనితీరును అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత, రైతుల తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద కేంద్రాలు పరిశీలన




ఓబులవారిపల్లి మేజర్ న్యూస్:ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట ముక్కావరపల్లి సచివాలయం ఎస్డబ్ల్యుపి షెడ్డు చెత్త నుండి సంపద కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి పరిశీలించారు గ్రామాల్లో స్వచ్ఛత పరిశుభ్రత ఉండేలాగా గ్రామాల్లోని చెత్తను చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలించి గ్రామాల స్వచ్ఛతకు అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులుకు జిల్లా పంచాయతీ అధికారికి తగు సూచనలు ఇవ్వడం జరిగినది కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పట్టదా..



తొండూరు మేజర్ న్యూస్ : తొండూరు మండల కొన్ని గ్రామ పంచాయతీలో పంచాయతీ మురికి కాలువలు గత రెండు నెలలగా నుంచి క్లీన్ చేయలేదు అని స్థానిక వాసులు ఆరోపిస్తున్నారు.కార్యాలయంలోని అధికారులు ఈ ఆ గ్రామాలపై దృష్టి పెట్టి ఇకనైనా గ్రామాల్లో మురికి కాలువలను పరిశుభ్రత చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులు పంట నమోదు తప్పనిసరి

## వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో పంటలు సాగు చేయుచున్న రైతులు ఈ పంట నమోదు తప్పకుండా చేయించుకొనవలెను. రైతులు తమ ఆధార్ జెరాక్స, భూమి పాస్ పుస్తకము జెరాక్స, మొబైల్ నెంబర్ వివరములతో తమ రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులకు అందించి నమోదు చేయించుకోవాలి.ఈ పంట నమోదు చేయించుకున్న వారే ప్రభుత్వపదకాలకు అర్హులు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన పంటలకు ఉచిత పంటల భీమా యొక్క గత సంవత్సరం మార్గదర్శకాలు వర్తిస్తాయి. మంగళవారం రాజుపాలెం రైతు సేవ కేంద్రం నందు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగినది.

# సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ లోపం క్షమించరాని నేరం

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ లోపం క్షమించరాని నేరమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలని పండిట్ నెహ్రూ అభివర్ణించారన్నారు. గత వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణకు నిధులు విడుదల చేయని కారణంగా పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు, అలాగే అన్నమయ్య, పింఛా ప్రాజెక్టులే కొట్టుకు పోయాయన్నారు. ఈనెల 10న తుంగభద్ర డ్యాం 19వ గేటు కొట్టుకుపోయి, రిజర్వాయర్ లోని సముద్రం పాలయ్యాయని తెలిపారు. నిర్వహణ సరిగా లేదని నిపుణులు హెచ్చరించిన పట్టించుకోలేదన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్, ధవళేశ్వరం, సోమశిల, మైలవరం, సుంకేసుల, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్వహణ లోపభూయిష్టంగా ఉందన్నారు. చంద్రబాబు ప్రభుత్వమైన ప్రాజెక్టుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిర్వహణకు నిధులు విడుదల చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని తులసిరెడ్డి కోరారు.

# ఈక్రా పంట నమోదు ప్రతి రైతు తప్పనిసరి

## లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్ర పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ ఖరీఫ్ 2024 లో సాగు చేసిన ప్రతి పంటకు సంబంధించి పంట నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయధికారి రమేష్ సూచించారు. సోమవారం బోనాల గ్రామంలో జరుగుతున్న ఈ -పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏవో రమేష్ ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు అయితేనే ఉచిత పంటల భీమా వర్తిస్తుందని, అలాగే ఈ సవంత్సరం ఖరీఫ్ సీజన్ గత ఏడాది విధానాన్నే అమలులోకి ఉంటుంది. ఆయన ప్రత్యేకంగా వివరించారు. కావున సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు.పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులవుతారని తెలియ చేసారు. కార్యక్రమంలో బోనాల రైతు సేవా కేంద్రం సిబ్బంది జగదీశ్వర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పరిధిలోని ఎస్ వెంకటా పురం ఎగువపల్లి కాలనీ లో అనారోగ్యంతో నాగదాసరి నాగభూషణం తల్లి పెంచలమ్మ అనారోగ్యంతో మరణించింది సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆమె దహన సంస్కారాల కోసం 10000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని నాగదాసరి నాగభూషణం కుటుంబానికి అందజేసి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా పాలకొండు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కుంభగిరి పంచాయతీలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి కృషి చేస్తానని గ్రామాలలో ఉన్న సమస్యలన్నిటిని తీర్చేందుకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డినాయకత్వంలో ముందుకు వెళ్లి అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మల్లెం కొండయ్య, వేణు, రాము, రత్నం, బాబు,కృష్ణనరసింహులు, వెంకటయ్య,రమణయ్య,పెద్ద ఓబయ్య, యలయ్య, ఓబులయ్య, చిన్న ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 న వేడుకల్లో మాజీ సైనికులు పాల్గొనాలి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మన ప్రొద్దుటూరు డివిజన్ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సైనికులు, మాజీ సైనికులు, వీర నారీమణులందరూ విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ప్రొద్దుటూరు డివిజన్ మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమం 15వ తేది ఉదయం 7 గంటలకు ప్రొద్దుటూరు గాంధీ రోడ్డులో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించి అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి టీబీ రోడ్డులో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులు అర్పించి అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి మునిసిపల్ హైస్కూల్ ఎగ్జిబీషన్ మైదానంలో జాతీయ జండా వందనము చేయడం జరుగుతుందని వివరించారు. కావున అందరూ విధిగా ఉదయం 7 గంటలకు గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్దకు రావాలని కోరారు.

# శాశ్వత నిత్యాన్న పథకానికి విరాళం



చక్రాయపేట మేజర్‌న్యూస్ : చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ప్రొద్దుటూరు పట్టణం మొదంపల్లి వాస్తవ్యులు కృష్ణమోహన్ రెడ్డి 1,0.1. 116 రూపాయల చెక్కును ఇఓ గారికి అందజేశారు వీరికి ప్రధాన అర్చకులు కేసరి స్వామి తీర్థ ప్రసాదములు అందజేశారని వెంకటసుబ్బయ్య అసిస్టెంట్ కమిషనర్ మీడియా మిత్రులకు తెలిపారు.

# మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం

## మండల వైసీపీ నాయకులు



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వైఎస్ఆర్సిపి మండల సమన్వయ కమిటీ ఇన్చార్జి అంకన గురువిరెడ్డి, మరియు రాజుపాలెం సర్పంచ్ సుధా, రామకృష్ణారెడ్డి, ఎంపీపీ బోధన బోయిన నిర్మల నారాయణ తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో వారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తీరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్లో తెలుగు గంగకి రావలసిన నీరు రాకపోవడంతో రైతులందరూ తీవ్ర బాధకు గురవుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని శ్రీశైలం నుండి బ్రహ్మం సాగర్ కు నీటిని వదిలి తద్వారా తెలుగు గంగ ఎడమ కాలవకు నీటిని వదలాలని వారు కోరారు.

# విద్యా చైర్మన్ లకు ఘనంగా సన్మానం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణం ఇస్లాంపురం వీధిలో ముక్తియార్ కార్యాలయం నందు సోమవారం సాయంత్రం మన ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో హైస్కూల్ కమిటీ చైర్మన్ లకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీ.ఎం.సురేష్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి. మాజీ మున్సిపల్ చైర్మన్. వివిఎస్ ముక్తియార్ చేతుల మీదుగా వారికి ఘనంగా సన్మానం చేశారు.వి.ఎస్ ముక్తియార్ మాట్లాడుతూ ప్రభుత్వం స్కూల్లో చదువుతున్న పిల్లల తల్లితండ్రులకే చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది ఎందుకంటే పిల్లల చదువులు మరియు స్కూల్లో ఉన్న పుస్తకాలు అయితేనేమి మధ్యాహ్న భోజన పథకం పైన శ్రద్ధ చూపిస్తారని భావనతో స్కూల్ చైర్మన్ నియమించడం జరిగింది స్కూల్లో అభివృద్ధి కొరకు కావలసిన వస్తువుల గురించి మా ప్రభుత్వం లో అవసరమైన నిధులను కేటాయించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. సన్మాన గ్రహీత స్కూల్ చైర్మన్లు షేక్ అబ్దుల్ సత్తార్. ఉర్దూ మున్సిపల్ హై స్కూల్ కమిటీ చైర్మన్. కొత్త కొట్టాల, ఎస్ ఎం లాల్ బాషా ఉర్దూ మునిసిపల్ హై స్కూల్ కమిటీ చైర్మన్ మెడంపల్లి, షేక్ అలీ భాష ఎస్ వి వి ప్రభుత్వ బాలుర హై స్కూల్ గురయ్యా తోట, షేక్. జాకీర్ హుస్సేన్, ఎలవలి జడ్పీ హైస్కూల్ కమిటీ చైర్మన్ ,కె చిన్న మౌలాలి ఎలవలి ఉర్దూ అప్పర్ ప్రైమరీ స్కూల్ కమిటీ చైర్మన్ ఓబులేసు మండల పరిషత్ ప్రభుత్వ బాలుర స్కూల్ కమిటీ చైర్మన్ వీరందరికీ ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 19 వ వార్డు కౌన్సిలర్ మునీర్ . టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖలీల్ .మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్. ఉపాధ్యక్షులు బిటెక్ భాష. మహేష్. యూసఫ్ .ఫరాన్. గురప్ప. తదితరులు పాల్గొన్నారు.

# 18న ఆర్యవైశ్య సభ వార్షిక సర్వసభ్య సమావేశం

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకాపరమేశ్వరి దేవి (అమ్మవారిశాల) ఆలయంలో ఈనెల 18వ తేదీ ఆదివారం ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు 134వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు అధ్యక్షులు బుశెట్టి రామ్మోహ నరావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లో పేర్కొన్న అంశాలతో పాటు, ఇతర ముఖ్యమైన అంశాలపై చర్చ సాగుతుందని వివరించారు. కావున ఆర్యవైశ్య సభ ప్రొద్దుటూరు సభ్యులు, కులబాంధవులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.